ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 11, జనవరి 2024 16 పేజీలు



## నేత్రానంద పర్వంగా రామయ్య కళ్యాణం





16వ పేజీలో...



# కార్యకర్తల కోసం.. కన్నీళ్లు దాచుకున్నా

## ఒంటరిగా ఉన్నపుడు కన్నీళ్లు పెట్టుకునేవాడిని

- బాధను దిగమింగి... ధైర్యం చెప్పా...!
- నాతో పాటు నన్ను నమ్ముకున్న వారందరినీ గత ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేసింది...
- ఇందిరమ్మ రాజ్యంలో నిరుద్యోగ యువతకు భవిష్యత్తు
- రైట్ ఛాయిస్ ఆత్మీయ అభినందన సభలో మంత్రి శ్రీనివాసరెడ్డి
- ప్రసంగం మధ్యలో భావోద్వేగానికి గురైన పొంగులేటి
- పొంగులేటి రాజకీయ ప్రస్థానంపై లఘు చిత్ర ప్రదర్శన
- రూపకర్త మెండం కిరణ్‌కుమార్‌కు ప్రత్యేక అభినందనలు

ఖమ్మం,జనవరి 10, ప్రభాతవార్త ః
గత ఏడాది ఇదే సమయంలో గత ప్రభుత్వం నాతో పాటు నన్ను నమ్ముకున్న వాళ్ళను అనేక ఇబ్బందులకు, అవమానాలకు గురిచేసింది. ఆ సమయంలో నా అనుచరులందరికీ నన్ను కలిసిన సమయంలో బాధను

2 లో..

# ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

## ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం, జనవరి 10, ప్రభాతవార్త ః ఖమ్మం జిల్లాలో చేపడుతున్న ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ బుధవారం పేర్కొన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు, బుగ్గవాడు సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణపై కలెక్టర్, ఇర్రిగేషన్, రెవిన్యూ అదికారులతో సమీక్ష నిర్వహించారు.



# ఆరోగ్యానికి పెద్ద పీట

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాధమిక ఆరోగ్య ఉప కేంద్రాల భవనాలకు ప్రారంభోత్సవం

9వ పేజీలో...



2 లో..

## నియోజకవర్గానికి రూ. 10 కోట్లు

# అభివృద్ధి నిధులు

## అర్హుల గుర్తింపునకు ఇంటింటి సర్వే
## ఏకగ్రీవ పంచాయతీలకు నజరానా ఇవ్వాలంటున్న సర్పంచ్‌లు

కొత్తగూడెం, ప్రభాతవార్త : లోక్‌సభ ఎన్నికల నేపధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతుంది. నియోజకవర్గాలకు అభివృద్ధి నిధులను కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కొంత కాలంగా నియోజకవర్గాలకు అభివృద్ధి నిధులు కేటాయించకపోవడంతో పనులు చేపట్టడం ఇబ్బందిగా మారింది. కొత్తగా భాద్యతలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ముందు చూపుతో ఒక్కొక్క నియోజకవర్గానికి రూ. 10 కోట్లు అభివృద్ధి నిధులు కేటాయించాలని నిర్ణయించింది.

# ఆయిల్‌ఫెడ్‌లో ఆశ్రిత పక్షపాతం

- ఓ సంఘ ప్రముఖునికి రహదారి మంజూరు
- అశ్వారావుపేటలో రూ.5.65లక్షల పేమెంట్లు
- ఆలస్యంగా వెలుగు చూసిన సిఎస్ఆర్ నిధుల వ్యవహారం



8 లో..

# చట్నీ ఎక్కువైందని అలిగిన భర్త... ఉరేసుకున్న భార్య



2వ పేజీలో...

కొత్తగూడెం, జనవరి 10 – ప్రభాతవార్త:
చట్నీ విషయంలో తలెత్తిన గొడవ భార్య బలవన్మరణానికి దారితీసింది. ఈ ఘటన బంజారాహిల్స్ ఠాణాపరిధిలో జరిగింది. కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం గోపాతండాకు చెందిన రమణ, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం పెగళ్లపాడుకు చెందిన బానోత్ చందన (25)ను రెండేళ్ల క్రితం ప్రేమ వివాహం జరిగింది. రమణ సినీ నిర్మాత బండ్ల గణేష్ వద్ద డ్రైవర్‌గా, చందన ఓ ఆభరణాల దుకాణంలో పనిచేస్తోంది. వీరిద్దరూ బంజారాహిల్స్ రోడ్ నంబర్2లోని

# కార్యకర్తల కోసం కన్నీళ్లు దాచుకున్నా

(మొదటి పేజీ తరువాయి..)

ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ అభినందన వేడుక సభలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. ఖమ్మంలోని భక్తదామదాసు కళాక్షేత్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..... గత ప్రభుత్వంలో నిరుద్యోగ యువత వివక్షతకు గురయ్యారని, నిరుద్యోగులు అందరూ కలసి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారన్నారు. మా ప్రభుత్వం ఈ ఏడాది 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామని, టీఎస్‌పిఎస్‌సి ప్రక్షాళనకు మొదటి అడుగు పడిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల వారికి న్యాయం



జరుగుతుందని హామీ ఇచ్చారు.

**- పొంగులేటి రాజకీయ ప్రస్తానం పై లఘు చిత్ర ప్రదర్శన**

రాజకీయాల్లోకి వచ్చింది మొదలు.. మంత్రి వరకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్థానాన్ని లఘుచిత్రం రూపంలో ప్రదర్శించారు. ఈ డాక్యుమెంటరీ రూపకర్త రైట్ చాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్‌కుమార్‌ను పొంగులేటితో పాటు పలువురు అభినందించారు. ఈ సందర్బంగా రైట్ చాయిస్ అకాడమీ ఆధ్వర్యంలో గతేడాది నిర్వహించిన నిరుద్యోగుల సదస్సు నుంచే బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలపై తాను గళం వినిపించిన విషయాన్ని పొంగులేటి గుర్తు చేసుకున్నారు.

# ఆరోగ్యానికి పెద్ద పీట

**ఖమ్మం రూరల్/ కూసుమంచి జనవరి 10, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం మల్లెమడుగు, ఏదులాపురం, కొండాపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ప్రాధమిక ఆరోగ్య ఉప కేంద్రాల భవనాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద ప్రజలకు చేరువలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి గ్రామాల్లో పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజాపాలన కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు ఇచ్చామని, ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీ లు అమలుచేసామని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అధికారులు ప్రజల దగ్గరకు వచ్చి వారి కష్టాలు తెలుసుకున్నారన్నారు. హామీల అమలుకు కార్యాచరణకు అధికార యంత్రాంగం ప్రజల గుమ్మం వద్దకు వచ్చి దరఖాస్తులు స్వీకరించారన్నారు. దరఖాస్తుల్లో ఇచ్చిన ప్రజల కోరికలను పేదవారిలో అతి పేదవారి నుంచి మొదలుకుని అర్హులైన వారందరికీ అందిస్తామని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను చూపి, ఇచ్చిన హామీల నుండి తప్పించుకునే ప్రభుత్వం కాదు ఇందిరమ్మ ప్రభుత్వమని తెలిపారు. ఎన్ని అవాంతరాలు, కష్టాలు ఎదురైన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు తీర్చడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి అన్నారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో 56 ప్రాధమిక ఆరోగ్య ఉపకేంద్రాలకు నూతన భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో భవనానికి రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టామన్నారు. పేద ప్రజలకు మరింత చేరువలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, పంచాయతీ రాజ్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, వైద్యాధికారులు డా. సైదులు, డా. శ్రీదేవి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచి : కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లాలో ఏ మీటింగ్ పెట్టినా కేసిఆర్ డబ్బు, అహంకారంతో ఉన్న వారిని గెలిపించ వద్దనే నినాదం ఇచ్చారన్నారు. మనం అధికారంలో ఉన్నామా, ముఖ్యమంత్రిగా చేశామా ప్రజల సొమ్ము దోచుకన్నామా, డబ్బు వెదజల్లడానికి తమ తెర వెనుక వేలాది కోట్లు సంపాదించామా అని ప్రశ్నించారు. పదేండ్లు పాలించినా ప్రజల గోడు పట్టించుకోని ప్రభుత్వాన్ని దించి ప్రజలు వివేకంతో ఇందిరమ్మ రాజ్యం తెచుకున్నారన్నారు. ఈ ప్రభుత్వం నిబంధతతో ఉందని, ప్రజలు కష్టాల్లో పాలు పంచుకునే ప్రభుత్వమే తప్ప మాయమాటలు చెప్పే ప్రభుత్వం కాదన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల పేరుతో లక్షకోట్ల అవినీతి జరిగిందని ఆ రోజే చెప్పామని, ఈ రోజు ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి సమీక్ష చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పులు కనపడతాయని ఫైళ్లను మాయం చేసే కార్యక్రమం చేపడితే ఆ ఫైళ్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందన్నారు. తప్పు చేయకపోతే ఫైళ్లను ఎందుకు మాయం చేయాలని చూశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అందరూ మనోధైర్యంతో గౌరవంగా ఉండి అందరి కృషితో తెచ్చుకున్న ఇందిరమ్మ రాజ్యంలో మీరంతా భాగస్వామ్యులై అందరం కలసి పని చేయాలన్నారు.

# నియోజకవర్గానికి రూ. 10 కోట్లు అభివృద్ధి నిధులు

మొదటి పేజీ తరువాయి

హైద్రాబాద్‌లో పలు జిల్లాల మంత్రులు, ఎమ్మెల్మేలతో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివృద్ధి నిధుల కేటాయింపుపై స్పష్టత ఇవ్వడంతో ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేసు_్తన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపధ్యంలో పార్టీ శ్రేణులు, ఎమ్మెల్యేలను సన్నద్ధం చేసేందుకు ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం ఎన్నికల్లో సానుకూల ఫలితాలు వచేచ అవకాశాలు లేకపోలేదని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు చేపడితే తప్ప ప్రజలు కూడా హర్షించే పరిస్థితి లేదు. నిలిచిపోయిన అభివృద్ధి పనులు సైతం ముందుకు తీసుకెళ్లడంలో ఎమ్మెల్యేలు దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. ఈ క్రమంలో నియోజకవర్గ అభివృద్ధి నిధుల కేటాయింపు తప్పనిసరి. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రజా సంక్షేమం, అభివృద్ధిపై ఫోకస్ పెట్టింది. ప్రజాపాలనలో వచ్చిన ధరఖాస్తులను పరిశీలించేందుకు ఇంటింటి సర్వే నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. హామీల అమలు, విధి విధానాలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అధ్యక్షతన సబ్ కమిటీని ఏర్పాటు చేశారు. అర్హులందరికీ గ్యారంటీ పథకాలు అందేలా ఇంటింటి సర్వే చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ధరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి అవగానే సర్వే ప్రారంభం కానుంది. ఆధార్, రేషన్ కార్డులు కంప్యూటరైజ్డ్ చేసి అర్హులైన లబ్దిదారులందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఆన్‌లైన్ నమోదు పూర్తి అవగానే అర్హుల లిస్టు ఆయా గ్రామాల్లో వెల్లడించనున్నారు. ఇంటింటి సర్వేలో ఎవరు అర్హులో గుర్తించనున్నారు. ఇదిలా ఉండగా గత ప్రభుత్వంలో గ్రామాల్లో అభివృద్ధి పనుల్లో భాగంగా సెగ్రిగేషన్ షెడ్లు, స్మశానవాటికలు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు నిర్మించారు. అంతే కాకుండా మరికొన్ని అభివృద్ధి పనులు కూడా చేపట్టారు. సంవత్స రన్నర కాలంగా బిల్లులు రాకపోవడంతో సర్పంచ్‌లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు తెచ్చి పనులు పూర్తిగావించారు. రోజు రోజుకు వడ్డీ పెరుగుతుంది. బకాయిపడిన బిల్లుల విషయమై కొత్త ప్రభుత వ్ం దృష్టికి తీసుకెళ్లారు. బిల్లుల మంజూరుకు ఎదురుచూస్తున్నారు. ఫిబ్రవరి 1తో సర్పంచ్‌ల పదవీ కాలం ముగియనుంది. పదవీ కాలం రోజుల్లో పడింది. మరో ఆరు మాసాలు పదవీ కాలం పొడిగించాలని పలువురు సర్పంచ్‌లు కోరుతున్నారు. లేని పక్షంలో చేపట్టిన పనుల బిల్లుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం సర్పంచ్‌ల పదవీ కాలం ముగియగానే ప్రత్యేక అధికారులను నియమిస్తుందా? లేక పదవీ కాలం పొడిగిస్తుందా వేచి చూడాలి. గ్రామాల్లో లక్షలాది రూపాయల అభివృద్ధి పనులు చేపట్టిన సర్పంచ్‌లు బిల్లులు రాక నెలల తరబడి ఎదురు చూస్తున్నందున ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నారు. అదే విధంగా 2019లో గ్రామపంచాయితీ ఎన్నికలు జరిగాయి. పలు గ్రామపంచాయితీల సర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత ప్రభుత్వం ఏకగ్రీవమైన ఒక్కొక్క గ్రామపంచాయితీకి రూ. 5 లక్షలు నజరానా ఇస్తామని ప్రకటించింది. పదవీ కాలం ముగియవస్తున్నప్పటికీ నేటికీ మంజూరు చేయలేదు. ఎంతో మంది ఏకగ్రీవమైన సర్పంచ్‌లు గత ప్రభుత్వానికి విన్నవించారు. అయినప్పటికీ స్పందన కొరవడింది. కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ఏకగ్రీవ నజరానా విషయమై విన్నవించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టినందున నజరానా కింద రూ. 5 లక్షల చొప్పున విడుదల చేయాలని పలువురు సర్పంచ్‌లు కోరుతున్నారు. ఇంకా గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు ఉన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియోజకవర్గానికి రూ.10 కోట్లు అభివృద్ధి నిధులు కేటాయిస్తామని నిర్ణయించిన నేపధ్యంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు సైతం మంజూరు చేసి ఆదుకోవాలని పలువురు సర్పంచ్‌లు కోరుతున్నారు.

## చట్నీ ఎక్కువైందని అలిగిన భర్త... ఉరేసుకున్న భార్య

(మొదటి పేజీ తరువాయి..)

ఇందిరానగర్‌లో అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నారు. ఆదివారం రాత్రి ఇంట్లో భోజనం చేసే సమయంలో చట్నీ ఎక్కువ వేశావంటూ రమణ భార్యతో గొడవపడ్డాడు. సోమవారం ఉదయం అతడు విధులకు వెళ్లగా భార్య పలుమార్లు వీడియోకాల్స్ చేసింది. అతడు స్పందించకపోవడంతో ఫోన్ చేసి కావాలనే తనతో గొడవ పడుతున్నావంటూ పెద్దగా కేకలు వేసింది. తాను చనిపోతున్నానని చెప్పి ఫోన్ పెట్టేసింది. అనుమానం వచ్చిన రమణ ఇంటి యజమానికి ఫోన్ చేసి త్వరగా తన ఇంటికి వెళ్లాలని కోరారు. యజమాని ఇరుగుపొరుగువారి సాయంతో తలుపులు పగులగొట్టి లోపలికి ప్రవేశించగా అప్పటికే ఆమె విగతజీవిగా మారింది. భర్త రమణను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చందన కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేస్తామన్నారు.

# తీపి జ్ఞాపకాలతో ముగిసిన విజ్ఞాన, వినోద జాతర



**-మధుర జ్ఞాపకాలతో వెనుదిరిగిన విద్యార్థులోకం**

**-విజయవంతంగా ఇగ్నైట్ ఫెస్ట్**

**-బాల బాలికలు ఉన్నత రంగాలలో స్థిరపడాలి**

**-డిప్యూటీ సెక్రెటరీ ఎం.శ్రీనివాసరెడ్డి**

**భద్రాచలం, ప్రభాతవార్త:**



భద్రాచలం గిరిజన గురుకుల విద్యాసంస్థల్లో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ స్టేట్ ఇగ్నైట్ ఫెస్ట్ ఇతోసన ప్రొగ్రాం బుధవారం విజయవంతంగా ముగిసింది. ఇగ్నైట్ ఫెస్ట్ విద్యార్థి లోకానికి తీపి జ్ఞాపకాలను పంచింది. విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతి ప్రదర్శనలు ఔరా అనిపించాయి. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చి భద్రగిరిలో సందడి చేసిన గిరి బిడ్డలు, తీపి జ్ఞాపకాలతో తమ తమ గమ్యస్థానాలకు తరలి వెళ్లారు. తెలంగాణ రాష్ట్రం నుంచి 33 జిల్లాలకు చెందిన 1500 మంది బాల,బాలికలు ఈ ఇగ్నేట్ ఫెస్ట్‌లో పాల్గొన్నారు. ఈ ఇగ్నైట్ ఫెస్టులో గెలుపొందిన బాలబాలికలకు పారితోషికంతో పాటు, ప్రశంసా పత్రలు, ట్రోపీలు అందజేశారు.

**-ఇగ్నైట్ ఫెస్ట్ బాలబాలికలకు తీపి జ్ఞాపకాలను మిగిల్చింది**

**-ఏసీఏడీ డిప్యూటీ సెక్రటరీ ఎం.శ్రీనివాసరెడ్డి**

భద్రాచలం గిరిజన గురుకులలో మూడు రోజులపాటు నిర్వహించిన ఇతోష్ ఇగ్నైట్ ఫెస్ట్ బాలబాలికలకు ఎంతోగానో ఉపయోగపడిందని గిరిజన గురుకులాల డిప్యూటీ సెక్రెటరీ ఎం.శ్రీనివాసరెడ్డి అభిప్రాపయపడ్డారు. బుధవారం సాయంత్రం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఇథోస్ ఇగ్నైట్ ఫెస్ట్ ముగింపు వేడుకలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. బాలబాలికలకు ఈ ఇగ్నైట్ ఫెస్ట్ తీపి జ్ఞాపకాలను పంచిందని పేర్కొన్నారు. అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. ఇగ్నైట్ ఫెస్ట్ సక్సెస్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు. ఇదిలా ఉడగా ఈ కార్యక్రమంలో గిరిజన గురుకులాల ఓఎస్డి ఎస్.శ్రీనివాస్‌కుమార్ త్వరలో రిటైర్డ్ అవుతున్న నేపథ్యంలో ఆయనను ఘనంగా సత్కరించారు. ఇతోస్ ఇగ్నైట్ ఫెస్ట్ ముగింపు వేడుకలో గిరిజన గురుకులాల ఓఎస్డీ, సీఈ ఎస్.సుమలత, భద్రాచలం ఐటీడీఏ గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి తుమికి వెంకటేశ్వర రాజు, వరంగల్ ఆర్‌సిఓడిఎస్ వెంకన్న, మహబూబ్ నగర్ ఆర్‌సిఓకే నాగార్జున, మహబూబాబాద్ ఆర్‌సిఓపి అగస్టీన్, నల్గొండ ఆర్‌సిఓకే లక్ష్మయ్య, ఆదిలాబాద్ ఆర్‌సిఓవి గంగాధర్, మెదక్ ఆర్‌సిఓ సంపత్ కుమార్, భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల, ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు, వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్, స్టాఫ్, బాల, బాలికలు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం మహిళల పాలిట వరం

## నిరుపేదలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్





కామేపల్లి, జనవరి 10 (ప్రభాతవార్త):

ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం మహిళల పాలిట వరం అని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ అన్నారు. బుధవారం నిరుపేదలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనుయాదవ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా 9.6కోట్ల మహిళలకు పొగచూరిన కట్టెల పొయ్యి నుంచి విముక్తి కల్పించిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎల్పీజీ కనెక్షన్లు, గ్యాస్ సిలిండర్, సొటవ్‌లు పంపిణీ అడగకుండానే మన కష్టాలు తీర్చే ప్రధానమంత్రి పేదలకు ఉజ్వల పథకం అందుబాటులోకి తేవడం జరిగిందని తెలిపారు. ఉచిత గ్యాస్ కనెక్షన్ కొరకు సాయి తిరుమల ఇండియన్ గ్యాస్ వారి సహకారంతో మద్దులపల్లి గ్రామానికి చెందిన మిట్టపల్లి శైలజ, తల్లి రంగమ్మ నిరుపేదలు. వారికి ఇల్లు లేదు... కూలికి వెళ్లితే గాని గడవని కుటుంబం. వారి కుటుంబంలో అందరూ అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారి కుటుంబానికి అండగా నిలిచి ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇప్పించి వాళ్ళు ఇంటికి వెళ్ళడానికి ఆటో కిరాయికి కూడా డబ్బులు లేని స్థితిలో తనే స్వయంగా బండిమీద గ్యాస్ బండ తీసుకొచ్చి ఇంటి దగ్గర ఇవ్వడం జరిగింది. జాలే శ్రీను యాదవ్‌ను కొడుకు లాగా సాయం చేసినందుకు నీకు రుణపడి ఉంటామని ఆనందంలో కన్నీరు పర్వంతం అయ్యారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ వారికి అండగా నిలిచినందుకు పలువురు హర్షం వ్యక్తం చేశారు. అతని కృషి, పట్టుదలను ప్రశంసించారు.

# క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం



వైరా, జనవరి10, (ప్రభాతవార్త):

రాజీవ్ క్రికెట్ అసోసియేషన్ వైరా ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయం ఎదురుగా ఉన్నటువంటి గ్రౌండ్‌లో ఓపెన్ టోర్నమెంట్ క్రికెట్ పోటీలను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ ప్రారంభించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ వైరాకి క్రికెట్‌కి మంచి అవినాభావ సంబంధం ఉందని, గతంలో సంక్రాంతి పండుగ వచ్చిందంటే వైరాలో క్రికెట్ పండుగ వచ్చినట్లే అని, క్రికెట్ క్రీడాకారుల అంచనాలకు తగ్గట్టుగా క్రికెట్ పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, ఇప్పుడు రాజీవ్ క్రికెట్ అసోసియేషన్ నిర్వాహకులు గరిడేపల్లి కిషోర్, షేక్ అంజద్‌పాషా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యల్లపల్లి సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి నాగి, పొదిల హరినాథ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడ్డి, దార్న రాజశేఖర్, సయ్యద్ అన్వర్, సీనియర్ క్రీడాకారుడు రవికుమార్, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ ఉపాధ్యక్షులు బొల్లం గోపిచంద్, ఫనితి సైదులు, బోళ్ళ గంగారావు, కర్నాటి హనుమంతరావు, పోలా శ్రీను, పల్లపు కొండలు, నాళ్ల రమేష్, ఊరుకొండ శ్రీను, చెరుకూరి కిరణ్, సూర్యదేవర శ్రీధర్, దార్ల శేఖర్, కొల్లి రమేష్, దుగ్గిరాల జాకోబు, మోదుగు లక్ష్మయ్య, హనుమాన్, షేక్ అనీఫ్, వజ్రం, సన్నీ, నరేష్, నిఖిల్, సాయి, లాలయ్య, బందారు తిరుపతిరావు, రాజీవ్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అభయహస్తం ఆన్‌లైన్ డేటా కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ సత్యప్రసాద్



వైరా, జనవరి10, (ప్రభాతవార్త):

వైరా నియోజకవర్గ కేంద్రంలో అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ డేటా కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, మండల స్పెషలాఫీసర్ సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ డేటా కార్యక్రమం విజయవంతంగా నడుస్తుందని అన్నారు. ఆన్‌లైన్‌చేసే సమయంలో అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి డేటాను ఆన్‌లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా అభయహస్తం దరఖాస్తుల డేటా ఎంట్రీలను పూర్తి చేసేందుకు అవసరమైనవన్ని కంప్యూటర్లు 1400 మంది డేటా ఆపరేటర్లను నియమించడం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు 3లక్షల పైచిలుకు దరఖాస్తులను డేటా ఎంట్రీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, తహశీల్దార్ శ్రీనివాసరావు, మండల అధికారులు పాల్గొన్నారు.

# నోడల్ అధికారి దామా పుల్లయ్యకు ఆత్మీయ వీడ్కోలు సన్మానం



కొణిజర్ల, జనవరి10, (ప్రభాతవార్త):

మండల కేంద్రమైన జిల్లా పరిషత్ పాఠశాల కొణిజర్ల నందు పూర్వపు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి దామా పుల్లయ్యకు ఆత్మీయ అభినందన వీడ్కోలు సన్మాన కార్యక్రమం కొణిజర్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. శాంతకుమారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్యాంసన్, కాంప్లెక్స్ సహాయక కార్యదర్శి రమేష్, అన్ని ఉపాధ్యాయ సంఘం నాయకులు సైదుబాబు, డి.వెంకటేశ్వర్లు, డి.వెంకటేశ్వరరావు, లాల్‌నయనయడ్, శివ నారాయణ, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, మార్క్స్, అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, అందరూ పాల్గొని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా మండల నోడల్ అధికారిగా వారు విద్యాభివృద్ధిలో చేసిన కృషిని శ్లాఘిస్తూ ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు.

# నేనుసైతం క్యాలెండర్ ఆవిష్కరణ

మహబూబాబాద్‌నెహ్రూసెంటర్, జనవరి10, (ప్రభాతవార్త)

నేనుసైతం స్వచ్ఛంద సేవాసంస్థ బాధ్యులు గత 16సంవత్సరాలుగా నిర్వహిస్తున్న కార్యక్రమాల చిత్రాలతో రూపొందించిన 2024క్యాలెండర్ ఆకర్షణీయంగా ఆకట్టుకునే విధంగా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధిరెడ్డి అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని వీరభవన్‌లో పార్టీ నాయకులతో కలసి ఆవిష్కరించారు.



# నేరాలు-దారుణాలు

## ఆర్డర్ కాపీలను అంగన్వాడీ టీచర్లకు అందజేసిన సిడిపివో



కామేపల్లి, జనవరి 10 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలంలో పనిచేస్తున్న 6గురు మినీ అంగన్వాడీ టీచర్లను మెయిన్ అంగన్వాడీ టీచర్లుగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం నుండి వచ్చి న ఆర్డర్ కాపీలను వారికి కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సీడీపీవో నారపరాజు దయామణి బుధవారం అందజేశారు. ఇక నుండి వారు రూ.7,800లకి బదులుగా రూ.13,650లు వేతనంను ప్రతి నెల పొందనున్నారు. కాగా ప్రభుత్వం అప్ గ్రేడ్ చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను సీడీపీవో దయామణి చేతుల మీదుగా పొందిన అంగన్వాడీ టీచర్లు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రస్మా జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా కొమ్మినేని

కామేపల్లి, జనవరి 10 (ప్రభాతవార్త):



కామేపల్లి మండలం కొత్త లింగాల శ్రీ సాయి వివేక భారతి స్కూల్ కరస్పాండెంట్ కొమ్మినేని వెంకటేశ్వరరావు ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైయ్యారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ట్రస్మా సర్వసభ్య సమావేశంలో ట్రస్మా జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా కొమ్మినేని వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. జిల్లాలోని జిల్లా అధ్యక్షులు కాంతారావు, డివిజన్ బాధ్యులు (పీఎస్‌టీ) ఈ సమావేశాన్ని నిర్వహించారు. కాగా జిల్లాలోని అన్ని డివిజన్ బాధ్యులు, జిల్లా బాధ్యులు కొమ్మినేని వెంకటేశ్వరరావును అభినందించారు. ట్రస్మా జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా కొమ్మినేని వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, మండల వాసులు బుధవారం హర్షం వ్యక్తం చేశారు.

టో రైటప్01: బొమ్మల కొలువు నిర్వహిస్తున్న దృశ్యం

బొమ్మల కొలువు

వైరా, జనవరి10, (ప్రభాతవార్త): వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఉన్న స్థానిక వాణి వివేకానంద విద్యాలయం వైరాలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులంతా కలిసి రకరకాల బొమ్మలతో 9 మెట్లపై ఈ బొమ్మలను అలంకరించడం జరిగింది. పిల్లలందరూ ఆనందం ఉత్సాహాల్లో ఉపాధ్యాయునిలతోనే అందంగా బొమ్మల కొలువులను తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ వాణి మాట్లాడుతూ బొమ్మల కొలువు కొన్ని ప్రాంతాల్లో దసరాకి కొన్ని ప్రాంతాల్లో సంక్రాంతికి జరుపుకుంటారు. బొమ్మల కొలువు ఎలా ఏర్పాటు చేపట్టడం, భూపతి దైవజ నైవేద్యాలతో ప్రతిరోజు లలిత శాస్త్రంతం నామం లక్ష్మీ అష్ట స్తోత్రం చదివి పూజలు చేశారు. ప్రతిరోజు సాయంత్రం పిల్లలందరిని అలాగే పేరంటాలకి బంధువులకి పిలిచి పసుపు కుంకుమ తాంబూలం దర్శనమిస్తే తమ అనుగ్రహం కలుగుతుందని నమ్ముతారని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరరావు, వాణి, జనార్ధన్, బేగం, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్లయ్యకు నివాళులు అర్పించిన కట్ల

వైరా, జనవరి10, (ప్రభాతవార్త):

మండల ఎల్లయ్యకు నివాళులు అర్పించిన టిపిసిసి కార్యదర్శి, పిసిసి ప్రచార కమిటీ కోకన్వీనర్ కట్ల రంగారావు, వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామానికి చెందిన నంద్రు గోపి మామయ్య మందుల ఎల్లయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. వారి స్వగ్రామమైన తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామం నందు మందుల ఎల్లయ్య దశదిన కర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, నంద్రు నాగరాజు, గొల్లమందల సుధాకర్, ఇండ్ల కిరణ్, కోట బాబు, ఇండ్ల రాజేష్, గంధం పుల్లయ్య, కటుకూరి ప్రభుదాస్, ఇండ్ల జీవన్, కోట ప్రభాకర్, ముచ్చారపు శ్రీను, గంధం పుల్లయ్య తదితరులు ఉన్నారు.




## త్రివేణి స్కూల్‌లో కైట్ మేకింగ్

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త ::



భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు గల త్రివేణి కిడ్స్ క్యాంపస్ నందు కళాశాల ప్రిన్సిపల్ జంగాల మంజుల ఆధ్వర్యంలో రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కిడ్స్ క్యాంపస్ నందు చిన్నపిల్లలకు వారి తల్లిదండ్రుల సమక్షంలో పతంగులు తయారీ, పంతులను ఏ విధంగా ఎగురవేయాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. రంగురంగుల పతంగులు తయారు చేయించి ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కానుమిల్లి విమలాదేవి, ఏవో బాబురావు, అకడమిక్ ఇంచార్జ్ సందీప్, క్యాంపస్ ఇంచార్జ్ నరేష్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థిణి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాలలో ముగ్గుల పోటీలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భవనం రాఘవరెడ్డి, పాఠశాల అధ్యక్షుడు లక్కోజు విష్ణువర్ధన్‌రావు, పాఠశాల కార్యదర్శి బొల్లు మోహన్‌కృష్ణ, ఒరుగంటి సురేష్‌కుమార్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొని ఉత్తమ ముగ్గులు వేసిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. అదేవిధంగా పాల్గొన్న సభ్యులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోషకులు, హితేషకులు, ఆచార్య బృందం పాల్గొన్నారు.

## సారభ్యంతర ధృవ పత్రాలు ఇవ్వాలి: టీపీటీఎఫ్

భద్రాచలం,క్రైం, ప్రభాతవార్త:



గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు ఉన్నత విద్యాభ్యాసం కొరకు నిరభ్యంతర ధృవ పత్రాలు (ఎన్‌ఓసీ) ఇవ్వాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బాధిత ఉపాధ్యాయులు సంబంధిత అధికారులను విన్నవించారు. విద్యా కళాశాలలో సీటు రిజర్వ్ చేసుకున్నందున సంబంధిత కళాశాలల యాజమాన్యం వారు సీటు కౌన్సిల్ చేస్తామని చెబుతున్నారని, క్లాసులు త్వరలో ఆరంభం కాబోతున్నందున వెంటనే ఎన్‌ఓసీ ఇవ్వాలని సంబంధిత అధికారులను కోరారు. అధికారులు కూడా సానుకూలంగా స్పందించడం జరిగింది. వెంటనే ఎన్‌ఓసీలు ఇవ్వబడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి.రాజు, రాష్ట్ర కౌన్సిలర్ బీ.ప్రసాదరావు, ఉపాధ్యాయదర్శిని సంపాదక వర్గ సభ్యులు ఎం.రామాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆల్‌పెన్షనర్స్ 2024 దైనందిని,క్యాలెండర్ ఆవిష్కరణ

**-ఆవిష్కరించిన పలువురు వైద్యులు**

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం 2024 సంవత్సరానికి చెందిన పెన్షనర్స్ దైనందిని,క్యాలెండర్‌లను ప్రముఖ వైద్యులు డా.బీ.రాజశేఖర్, డా.చల్లగుళ్ళ స్పందన, డా.ఏ.మోహన్‌రావు, డా.భరణిబాబు, భద్రాచలం ఎస్‌బిఐ బ్రాంచ్ ఛీఫ్ మేనేజర్ ఎల్‌జీబీవీఎన్ వారి, భద్రాచలం ఏటివో విష్ణురావు, ఎస్‌టీవో సుభద్ర, సీనియర్ అసిస్టెంట్ క్రాంతికుమార్‌ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆవిష్కరించిన వారికి డైరీలను, క్యాలెండర్‌లను అందజేసి సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో ఆల్‌పెన్షన్స్ డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు చల్లగుళ్ళ నాగేశ్వరరావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి కే.ఎస్.ఎల్.వీ.ప్రసాద్, కోశాధికారి డీ.కృష్ణమూర్తి, నాయకులు ఎస్.రాజబాబు, సుధాకర్‌రెడ్డి, బీ.రాజు, శివప్రసాద్, మాదిరెడ్డి రామ్మోహన్‌రావు, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇంటి స్థలం ఇవ్వాలి

**-మాల మహానాడు దళిత ప్రజా సంఘం ఆధ్వర్యంలో నిరసన దీక్ష**

భద్రాచలం,క్రైం, ప్రభాతవార్త:

అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్‌తో మాల మహానాడు, దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. ఈ రిలే నిరాహార దీక్షను ఉద్దేశించి మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్ రాజ్ మాట్లాడుతూ.. భద్రాచల పట్టణంలో నిరుపేద కుటుంబాలు అనేక సంవత్సరాలుగా అద్దె ఇళ్లలో ఉంటూ జీవనానికి కూడా సాగిస్తున్నారని, గత ప్రభుత్వం నిరుపేదలకు తమ సొంత ఇంటి కల నెరవేరలేదని, ఈ ప్రభుత్వంలో అయినా తమ సొంత ఇంటి కల నెరవేరుతుందని ఆశతో జీవనాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం నిరుపేదలను గుర్తించి వారికి సొంత ఇంటి స్థలం డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు, దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజ్, సంఘీభావం తెలిపిన దీక్ష విరమించిన వారు మహజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, జిల్లా నాయకులు కుమారి, కృష్ణవేణి, నాగమణి, నిరుపేద కుటుంబాలకు చెందిన బాధితులు సుత్తి సుధారాణి, బర్ల భవాని, దాసరి నాగమణి, కోసం సుజాతీ, సంద మేరీ, నల్లారపు జయమ్మ, ఎస్‌కె హాలియా, సంద్ర రమణమ్మ, ఎస్.కె.బేగం, రమణ, కనకయ్య పాల్గొన్నారు.

## ఐటీసీ పీఎస్‌పీడీ పైప్ లైన్ పనులను అడ్డుకున్న బాధితులు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



తమ జీవిత ఆధారము ఆ భూములేనని, ఆ భూముల్లో అక్రమంగా పైప్ లైన్ వేయడం ఎంతవరకు సమంజసమని, తమకు నష్టపరిహారం చెల్లించి తరువాత పైప్ లైన్ పనులు సాగించాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలో గల ఇరవెండి గ్రామ రైతులు అడ్డుపడ్డారు. ఇరవెండి గ్రామంలో భూమి పోయిన రైతులు ఈ పైప్ లైన్ బాధితులుగా ఉన్నారు. వారిలో కొంతమందికి ఐటీసీ యాజమాన్యం తాత్కాలిక ఉద్యోగం ఇచ్చి మిగిలిన వారికి నష్టపరిహారం చెల్లించకుండా అర్ధరాత్రి పనులు చేయడానికి రావడం మంచి పద్ధతి కాదని, భూమి పోయిన వారితో పూర్తిస్థాయిలో చర్చలు జరిపి అక్కడ పనులు చేయించుకుంటే మంచిదని బాధితులకు చెప్పకుండా భారీ వాహనాలతో అర్ధరాత్రి పనులు చేయడం ఎంతవరకు సమంజసం అని బాధితులు అధికారులను నిలదీశారు. ఇక్కడ నుంచి భారీ వాహనాలను తీసుకువెళ్లాలని పనులు నిలిపివేయాలని ఆందోళన నిర్వహించారు. ఈ నేపధ్యంలో పనులు నిలిపివేసి కాంట్రాక్టర్లు తమ వాహనాలను తీసుకొని అక్కడ నుండి వెళ్లిపోయారు. తమకు నష్టపరిహారం చెల్లించి ఐటీసీలో ఉద్యోగాన్ని ఇచ్చి తమ పనులు చేసుకోవాలని చివరగా వారు తమ డిమాండ్‌ను ఐటీసీ పీఎస్‌పీడీ అధికారుల ముందు ఉంచారు.

# మొరంపల్లి బంజర్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**-ఉత్తమ ముగ్గులు వేసిన వారికి బహుమతుల ప్రధానం**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

మంగళవారం మండల పరిధిలోని మొరంపల్లి బంజర్ గ్రామపంచాయతీ స్థాయిలో సంక్రాంతి పండుగ సందర్భంగా సర్పంచ్ భూక్యా దివ్యశ్రీ అధ్యక్షతన ముగ్గుల పోటీలను నిర్వహించారు. సుమారు 40 నుండి 50 మంది వరకు ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొనగా గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిని బంజర గ్రామవాసి బొబ్బల నారాయణరెడ్డి, ఆయన కుమారులు వెంకటేష్‌రెడ్డి, వెంకటరామిరెడ్డిలు డ్రెస్సింగ్ టేబుల్‌ను గెలుపొందిన చావల మడుగు పున్నమ్మకు ముఖ్యఅతిథులుగా పాల్గొన్న బూర్గంపహాడ్ ఎంపీడీవో వివేక్‌రామ్, సర్పంచ్ దివ్యశ్రీ, ఉపసర్పంచ్ కైపు లక్ష్మీనారాయణరెడ్డిలు అందించారు. రెండవ బహుమతి గెలుపొందిన పీ.రమణకు సర్పంచ్ దివ్యశ్రీ (దాత) మిక్సీను



అందించారు. మూడువ బహుమతి బోళ్ళ అనాషకు ప్రెజర్ కుక్కర్‌ను ఉపసర్పంచ్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి (దాత) చేతులమీదుగా అందించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి జక్కిరెడ్డి మల్లారెడ్డి, హోటల్ అనీఫ్ టిఫిన్‌బాక్స్‌లు అందించారు. ముగ్గుల పోటీలను ఉద్దేశించి ఎంపీడీవో వివేక్‌రామ్ మాట్లాడుతూ .. గ్రామస్థాయిలోనే జరగిన పోటీలు జిల్లాస్థాయిలో గెలుపొందిన వారికి ఇచ్చిన అద్భుత బహుమతులను అదించడం, గెలుపొందిన వారి అదృష్టం అని అన్నారు. ముగ్గుల పోటీల్లో జడ్జీలుగా వ్యవహరించిన పాఠశాల మహిళ టీచర్‌లకు ప్రత్యేక బహుమతులను అందించారు. భవిష్యత్తులో ఇలాంటి మంచి కార్యక్రమాన్ని మరిన్ని చేయాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ .. దివ్యశ్రీ గడిచిన ఐదేళ్ళ సర్పంచ్ పాలనలో గ్రామపంచాయతీలో ప్రతి ఒక్కరు వెన్నుదన్నుగా ఉంటూ అభివృద్ధిలో పాలుపంచుకుంటూ పంచాయతీకి మంచి గుర్తింపు తెచ్చే విధంగా తోడ్పాటును అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఏ కార్యక్రమాన్ని చేపట్టినా గ్రామప్రజల ఆశీస్సులు తమపై ఉనినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం కే.వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి భవాని, పంచాయతీ వార్డు సభ్యులు శెనగ మల్లేశ్వరరావు, గ్రామస్తుల కైపు సుబ్బరామిరెడ్డి, తాతిరెడ్డి వెంకటరెడ్డి, శనగ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కుర్నవల్లి సొసైటీ అక్రమాలపై విచారణ

*తల్లాడ, జనవరి 10, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కుర్నవల్లి సహకార సంఘ కార్యాలయంలో జరిగిన అక్రమాలపై కోఆపరేటివ్ జిల్లా సీనియర్ ఇన్స్‌పెక్టర్ ఎస్‌కె. మౌలానా విచారణ చేపట్టారు. సొసైటీ పరిధిలో రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యంలో బస్తాకు 5 కేజీల నుండి 10 కేజీల వరకు తరుగు తీశారని, ఋణమాఫీ బీఆర్ఎస్‌కు చెందిన రైతులకే మంజూరు చేశారని, సొసైటీలోని డైరెక్టర్లు ఇద్దరు మృతిచెందగా వారి స్థానంలో కొత్తవారిని ఎంపిక చేయడం కోసం జాప్యం చేస్తున్నారని ఆరోపిస్తూ సొసైటీ డైరెక్టర్లతో పాటు రైతులు ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, కలెక్టర్, డిసిఓలకు ఫిర్యాదు చేయగా వారు విచారణకు ఆదేశించారు. దీంతో బుధవారం సొసైటీ కార్యాలయంలో విచారణ చేపట్టగా సొసైటీ సీఈఓ పది రోజుల



పాటు తనకు గడువు కావాలని కోరడంతో ఈ నెల 20వ తేదిన తిరిగి విచారణకు వస్తానని అన్నారు. ఇదిలా ఉండగా రైతులు కాని వారికి కూడా డిసిఓ కార్యాలయం నుండి ధాన్యం కొనుగోలు చేసినట్లు రైతుల ఖాతాల్లో నిధులు జమ చేశారని, కుర్నవల్లి సొసైటి సిబ్బంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయగా ఒక్కో బస్తా నుండి 5 నుండి 10 కేజీలు కోత విధించడంతో



కొందరు ఆందోళన చేయడంతో వారి ఖాతాల్లో సొసైటీలో పనిచేసే ప్రైవేట్ సిబ్బంది ఖాతాల నుండి వారి ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయని కుర్నవల్లికి చెందిన ఓ రైతుకు కలకొడిమ రెవెన్యూలో భూమి ఉండగా అక్కడ పండించిన ధాన్యాన్ని కలకొడిమ సొసైటీలో విక్రయించగా అతని ఖాతాలో కూడా డిసిఓ ఖాతా నుండి డబ్బులు జమ చేశారని ఈ విధంగా కుర్నవల్లి సొసైటీలో అక్రమాలకు పాల్పడ్డారని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## కలెక్టర్‌ను కలసిన కృష్ణారెడ్డి



*మహబూబాబాద్,జనవరి10,ప్రభాతవార్త*

ఇటీవల మహబూబాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అద్వైత్‌కుమార్‌సింగ్‌ను బుధవారం జిల్లా కాంగ్రెస్‌పార్టీ జనరల్ సెక్రటరీ వల్లూరి కృష్ణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వల్లూరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో గిరిజనులు అధికంగా ఉన్నారని, వ్యవసాయ ఆధారిత కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయని, ధరణిలో లోటుపాట్లు వలన రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని వాటిని సవరించాలని, మహబూబాబాద్‌జి ల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చెందేలా కృషిచేయాలని కోరారు.

# వింత ఆచారం .. విస్తృత ప్రచారం

**-సంక్రాంతి పండుగకు కీడొచ్చిందంట ! -ఒక కొడుకు ఉన్న వారికి ఇద్దరు లేదా ముగ్గురు కొడులున్న వారు గాజులివ్వాలట**
**-ఇదే కీడుకు విరుగుడు అట -జోరుగా సాగుతున్న దుష్ప్రచారం -పండుగ అంటేనే పవిత్రమైనది .. ఇటువంటివి నమ్మకండి**
**-నృసింహా సేవా వాహిని వ్యవస్థాపకుడు డా.కృష్ణచైతన్యస్వామి**

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒక వింత ఆచారం విస్తృతంగా ప్రచారం సాగుతోంది. అది భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం వరకు వ్యాపించింది. అసలు విషయం ఏమిటంటే 2024వ సంవత్సరంలో వచ్చే (రానున్న) సంక్రాంతి పండుగకు కీడు వచ్చిందట. ఎవరికైనా ఒక్క కొడుకు ఉంటే ఇంటికి కీడు అంటుకుంటుందంట. ఆ కీడుకు విరుగుడు ఇద్దరు కొడుకులు లేదా ముగ్గురు కొడుకులు ఉన్న వారు ఒక్క కొడుకు ఉన్న వారికి రంగురంగుల గాజులు వేయించాలట. ఇప్పుడు ఆ గాజుల కానుక ప్రచారం కలకలం రేపుతోంది. ఒక్క కొడుకు ఉన్న మహిళలు .. ఇద్దరు కొడుకులు ఉన్న ఐదుగురి మహిళల వద్ద డబ్బులు తీసుకుని, ఐదు రకాల గాజులు వేసుకోవాలనే మూఢ నమ్మకం ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఈ సంప్రదాయం ఫాలో కాని యెడల కీడు జరుగుతుందనే ప్రచారం ఊపందు కోవడంతో ట్రెండ్‌ను ఫాలో అవుతున్నారు అడపడుచులు. ఇప్పుడు భద్రాచలంలో ఎక్కడ చూసినా గాజుల చర్చే సాగుతోంది. దాంతో



మూఢ నమ్మకాల పుణ్యమా అని గాజుల దుకాణదారులకు భలే గిరాకీ తగి లింది. గాజులకు కూడా డిమాండ్ పెరిగింది. ఈ మూఢ ప్రచారాన్ని నిపుణులు కొట్టి పారేస్తు న్నారు. ఇలాంటి మూఢ నమ్మకాలని నమ్మవద్దని సూచిస్తున్నా సరే ఏదేమైనా ట్రెండ్ ఫాలో అవ్వాల్సిందేనని కొందరు మహిళలు అంటుండగా .. మరికొందరు మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

**-పండుగ అంటేనే పవిత్రమైనది .. ఇటువంటివి నమ్మకండి**

**-నృసింహా సేవా వాహిని వ్యవస్థాపకుడు డా. కృష్ణచైతన్యస్వామి**



సంక్రాంతి పండుగపై ఇటీవల సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచా రాన్ని ప్రచారం చేస్తు న్నారు. ఆడపడు చులను భయ భ్రాంతులకు గురి చేసే విధం గా ఈ ప్రచారాలు సాగుతున్నాయి. దయ చేసి ఇటువంటివేవి ఆడపడుచులు నమ్మ వద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. మకరసంక్రాంతి అత్య ద్భుతమైన మన సనాధన ధర్మంలో విశేషమైన పండుగ. అటువంటిపండుగకు కీడు వచ్చిందని విష ప్ర చారం జరుగడం హాస్యాస్పదం. ఇటువం టివేమి మన శాస్త్రంలో చెప్పలేదు. ఆడపడు చులు ఈ దుష్ప్రచారాన్ని నమ్మి భయభ్రాం తులకు గురి కావ ద్దని సూచిస్తున్నాం. కీడు అంశాన్ని పరిగణ లోకి తీసుకోకుండా సాంప్రదాయం ఆడపడు చులు ముత్తాధువులకు గాజులు,తాంబూలాలు సమర్పించవచ్చు.

## హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



*సత్తుపల్లి, జనవరి 10, ప్రభాతవార్త:*

ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ వసతి గృహం, మరియు ప్రభుత్వ గిరిజన బాలుర గృహం బీసీ హాస్టల్‌లోని విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ కుమార్తెలు విపజి .. విరజి ల జన్మదినం సందర్భంగా వసతి గృహాల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాఘమయి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదువుకొని మీ తల్లి దండ్రులకు మరియు గురువులకు మంచి పేరు తీసుకురావాలని, అది వైద్యమే కాని, చదువువిషయమే కాని పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. ఆమె వెంట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, మందపాటి పద్మావతి జ్యోతి, గ్రాండ్ మౌలాలి, కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు, కొత్తూరు ప్రభాకరరావు, గోలి ఉషారాణి శ్రీనివాసరెడ్డి, బత్తుల భరత్, మాధురి ప్రసాద్, మొరిశెట్టి సాంబశివరావు, కొత్తగూడెం సింగరేణి ఏరియా ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, హాస్టల్స్ వార్డెన్‌లు దారుగాబి, రాము, వెంకటేశ్వర్లు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు చేపట్టాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మినగరం రెవెన్యూ గ్రామంలోని సర్వే 1లో ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఏఎస్పీ, ఏపీఎస్‌పీ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం తహసిల్దార్‌కు ఈ సందర్భంగా ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. కబ్జాలో ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేసు ఆదినారాయణమూర్తి, మారయ్య, సత్తిబాబు, శరత్‌బాబు, సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాసామాగ్రిని సరఫరా చేసేందుకు ధరఖాస్తుల ఆహ్వానం-ఐటిడిఏ పీవో

*భద్రాచలం, ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని గిరిజన సంక్షేమ పాఠశాలలకు, వసతి గృహాలకు కావాల్సి న ఆట వస్తువులు, క్రీడా సామాగ్రి సరఫరా నిమిత్తం షీల్డ్ షార్ట్ టెండర్లు కోరుతున్నట్లు, ఇట్టి షార్ట్ టెండర్ నందు పాన్ కార్డు, టిన్ కార్డు నెంబర్లు, బ్యాంక్ ఖాతా కలిగిన భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు చెందిన వారు మాత్రమే టెండర్‌లో పాల్గొనాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తిగల టెండర్ దారులు ఉపసంచాలకులు ఐటీడీఏ భద్రాచలం వారి కార్యాలయంలో ఈనెల 11 నుండి 18 వరకు 3 గంటల వరకు అన్ని పని దినంలలో షార్ట్ టెండర్లు షెడ్యూల్ పొందవచ్చునని, షార్ట్ టెండర్ షెడ్యూల్ ధర రూ.2వేలు ఉపసంచాలకులు పేరున ఎస్బిఐ భద్రాచలం నందు చెల్లుబాటు అయ్యే విధంగా డిమాండ్ డ్రాఫ్ సమర్పించి పొందవచ్చునని, ధారావత్ సోమ్ము రూ.50వేలు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో షార్ట్ టెండర్ షెడ్యూల్‌తో పాటుగా టెండర్ బాక్స్ నందు సమర్పించాలని ఆయన అన్నారు. పూర్తిచేసిన షార్ట్ టెండర్ షెడ్యూల్ ఆఖరి తేదీ 18 జనవరి 2024 సాయంత్రం 5 గంటలలోపు ఉపసంచాలకుల వారి కార్యాలయంలో టెండర్ బాక్స్ నందు సమర్పించాలని జనవరి 19న ఉదయం 11 గంటలకు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి హాజరైన టెండర్‌దారుల సమక్షంలో తెరచి తుది నిర్ణయం తీసుకోవడం జరుగునని ఆయన అన్నారు.

## జడ్పీహెచ్ఎస్‌ను సందర్శించిన ఆరీజేడీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను విద్యాశాఖ వరంగల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. 10వ తరగతి విద్యార్థులు చేపట్టిన లక్ష్యం కార్యక్రమాన్ని పరిశీలించారు. పూర్వ భావనలు సాధించాలని వాటి ద్వారా తరగతి పాఠ్యాంశాలను అర్థం చేసుకోవాలని తెలిపారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు అంకితభావంతో విద్యనభ్యసించాలని సూచించారు. 10వ తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణత అయ్యేలా ఉపాధ్యాయులు ప్రణాళికలు రచించుకుని పాఠ్యాంశాలను పూర్తి చేసి విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో పాఠ్యాంశాల భోధన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్పీ ప్రభాకర్‌రెడ్డి, ఎంఈవో సున్నం సమ్మయ్య, దుమ్ముగూడెం పాఠశాల హెచ్‌ఎం రామారావు, పలువురు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# కార్మిక ప్రాంత అభివృద్ధికి 'రజాక్' ప్రత్యేక కృషి

**- స్థానికంగా ఉన్న క్రీడా మైదానాల అభివృద్ధి**
**- మౌలిక వసతులు కల్పనకు నిరంతర శ్రామికుడు**
**- అధికారులతో మాట్లాడి ప్రత్యేక శిక్షణలు ఏర్పాటు**
**- పాల లచ్చమ్మ గ్రౌండ్... ఇప్పుడు జయశంకర్ గ్రౌండ్‌గా నామకరణం**
**- కార్మికులతో పాటు పరిసర ప్రాంత యువతకు ఎంతో ఉపయోగకరం**
**- రజాక్ కృషిని అభినందిస్తున్న వాకర్స్, యువత, పిల్లలు**

*కొత్తగూడెం, జనవరి 10 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తూ కార్మిక నాయకుడిగా ఎదిగి తన చుట్టూ ఉన్న వారికి ఎంతో కొంత మేలు చేయాలనే ఉద్దేశంతో తనకు తోచిన సాయం చేస్తూ అందరి మన్ననలు అందుకుంటున్నారు రజాక్... తన కళ్లెదుట ఎవరికి అన్యాయం జరిగినా చూస్తూ ఊరుకోను... ఎదుటి వారు ఎంతటివారైనా సరే వారితో మాట్లాడి బాధితులకు న్యాయం చేస్తానంటూ నడుం బిగించారు... తాను చేస్తున్న సేవ తనకెంతో సంతృప్తినిస్తుందని చెప్పకనే చెప్తున్నారు... సింగరేణి కార్మిక నాయకుడిగా కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు కార్మిక ప్రాంతాభివృద్ధిలో కూడా తన మార్క్ చూపిస్తున్నారు. రుద్రంపూర్‌లో ఉన్న పాల లచ్చమ్మ (ప్రొఫెసర్ జయశంకర్) గ్రౌండ్ గతంలో గుంటలు పడి, క్రీడాకారులకు ఎలాంటి ఉపయోగకరంగా ఉండేది కాదు. కార్మికులు, స్థానికులు వాకింగ్ చేసేందుకు కూడా సరైన ట్రాక్ ఉండేది కాదు. యువతీ యువకులు క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు, యూనీఫాం ఉద్యోగాలు సాధించేందుకు ప్రాక్టీస్ చేయడానికి కూడా వీలుండేది కాదు. చుట్టూ అటవీ ప్రాంతం.. మద్యం బాబులు రాత్రి సమయాల్లో చేరి మందు పార్టీలు చేసుకుంటూ ఖాళీ బాటిళ్ల పడేసి పోయేవారు. అసలు ఆ గ్రౌండ్‌కు వెళ్లాలంటే చాలా మంది ఇబ్బందులు పడేవారు. ఎలాంటి రక్షణ లేకుండా ఉన్న గ్రౌండ్‌కు ఒక కొత్త రూపును తీసుకొచ్చారు రజాక్. అధికారులతో మాట్లాడి నిధులను తెప్పించి గ్రౌండ్‌ను మరింత హంగులతో తయారు చేయించారు. గ్రౌండ్ చుట్టూ ప్రహరీగోడ, రక్షణ పెన్సింగ్, వర్షానికి గ్రౌండ్ కొట్టుకుపోకుండా ఉండేందుకు సేఫ్టీ వాల్, రాత్రి సమయాల్లో ఫ్లడ్ లైట్లు ఇలా అన్ని రకాల వసతులు కల్పించారు. అదే విధంగా గ్రౌండ్‌కు వెళ్లేందుకు సీసీ రోడ్డును కూడా ఏర్పాటు చేయించారు. ఇలా అన్ని ఇన్నీ కాదు చెప్పాలంటే ఎన్నో ఉన్నాయి... కార్మిక ప్రాంతంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, నిర్వాసిత గ్రామాల ప్రజలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు.

**- అభినందిస్తున్న వాకర్స్...**

ఈ గ్రౌండ్ ద్వారా ఎంతో మంది ఉద్యోగాలు పొందారు. వాకర్ ఆరోగ్య పరిరక్షణతో పాటు సింగరేణి పరిరక్షణ కూడా జరుగుతుంది. ఉద్యోగి ఆరోగ్యం ఉంటేనే సింగరేణి ఆరోగ్యం అభివృద్ధి చెందినట్లు భావిస్తూ అధికారులు, ఉద్యోగులు, పుర ప్రముఖులు గ్రామ ప్రజలందరూ రజాక్‌ను అభినందిస్తున్నారు. రజాక్‌ను గ్రౌండ్ విషయమై వివరణ కోరగా... ఇంకా గ్రౌండ్‌కి చేయాల్సినవి, వాకర్స్ కోసం వాకింగ్ ట్రాక్, గ్రౌండ్ చుట్టూ కాంపౌండ్ వాల్ వచ్చింది కానీ, నీళ్లుపోవడానికి పైప్‌లైన్ కానీ, చుట్టూత చుట్టూ కాలువలుగా విభజిసూనత గ్రౌండ్ నుంచి వాటర్ బయటికి పోయే విధంగా ఏర్పాటు చేయాలి. క్రికెట్ గ్రౌండ్ మేర గ్రాస్, గ్రౌండ్ లెవలింగ్, మిగతా క్రీడలకు సంబంధించి పరికరాలు, 400 ట్రాక్, స్టేజ్, గ్యాలరీసు, వాటర్ ఫెసిలిటీ, వాష్‌రూమ్స్, ఓపెన్ జిమ్, వెహికిల్ పార్కింగ్ కోసం గ్రౌండ్ పక్కనే క్లీనింగ్, గ్రౌండ్ అట్మాస్ఫియర్ వచ్చే విధంగా వాల్ పెయింటింగ్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ గ్రౌండ్ కోసం పనిచేసిన ప్రతీ ఒక్కరికీ రజాక్ కృతజ్ఞతలు తెలిపారు.



**- సింగరేణి సహకారం మర్చిపోలేనిది : గడ్డం శ్రీకాంత్, ఆర్ఎస్సై, రుద్రంపూర్**



మా నాన్న సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్నాడు. నేను ఎక్కువ డబ్బులు పెట్టి కోచింగ్ తీసుకునే స్థితిలో లేను. అయితే సింగరేణి యాజమాన్యం సేవా సమితి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశారు. మాకు దగ్గరలో రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌ను మంచిగా తీర్చిదిద్దారు. మాకు కావాల్సిన మౌళిక వసతులు కల్పించారు. గతంలో ఆర్మీ రిక్రూట్‌మెంట్, కానిస్టేబుల్, ఎస్సై పోస్టులకు ప్రిపేర్ అయ్యాను. నేను ఆర్ఎస్సైగా సెలెక్ట్ అయ్యాను. చాలా సంతోషంగా ఉంది. నేను అనుకున్న లక్ష్యాన్ని సాధించుకున్నాను.

**- రుద్రంపూర్ గ్రౌండ్‌లోనే ప్రాక్టీస్ చేశాను : చల్లా హరీష్, ఫైర్ కానిస్టేబుల్, రుద్రంపూర్**



మాకు దగ్గరలో ఉన్న పాల లచ్చమ్మ (జయశంకర్) గ్రౌండ్‌లోనే రోజూ ప్రాక్టీస్ చేసేవాడిని. సింగరేణి యాజమాన్యం ప్రత్యేక చొరవతో శిక్షకులను ఏర్పాటు చేసి మంచి మెళకువలు నేర్పించే వారు. రన్నింగ్, ఫిజికల్ ప్రాక్టీస్‌తో పాటు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేందుకు కూడా మాకు తర్ఫీదు ఇచ్చారు. ఐఎన్‌టీయూసీ నేత రజాక్ సారధ్యంలో అన్ని మౌళిక వసతులు కల్పించారు. నేను ఫైర్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించాను.

## ఎస్‌హెచ్‌వీఎస్ మహాసభను విజయవంతం చేయండి

*కొత్తగూడెం, జనవరి 10 - ప్రభాతవార్త:*



సమాచార హక్కు వికాస సమితి (ఎస్‌హెచ్‌వీఎస్) 8వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ నెల 12వ తేదీన హైదరాబాద్‌లో జరిగే మహాసభకు అధిక సంఖ్యలో పాలొనగని విజయవంతం చేయాలని కోరారు. ఇందుకు సంబంధించిన ఆర్డీవో కార్యాలయంలో డీఏవో లక్ష్మణ్, మోహన్‌రావుల చేతుల మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. నర్మద, సభ్యులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి ఎన్నిక

*కొత్తగూడెం, జనవరి 10 - ప్రభాతవార్త:*



గత నెల జరిగిన సింగరేణి కార్మిక సంఘం ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఏర్పడింది. ఇందులో భాగంగా కొత్తగా పిట్ కమిటీ ఏర్పాటు చేసి ఏరియా స్టోర్స్ గుర్తింపు సంఘం ఏఐటీయూసీ పిట్ కార్యదర్శిగా దూనబోయిన శ్రీనివాస్ (కమల్)ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సందెబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సెంట్రల్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరసేత్వామి, గట్టయ్య, రాములు, హుమైన్, సాంబమూర్తి, మురాద్, కూసాన నరేందర్, వేముల నరేష్‌కుమార్, గవిని నాగరాజు, రాజేష్, ప్రసాద్, లిఖిత్, నరేందర్, సుబ్రహ్మణ్యం, మొయినుద్దీన్‌లు పాల్గొన్నారు.

## రేడియం స్టిక్కర్లతో ప్రమాదాలు అరికట్టవచ్చు: ఎస్సై రవి

*చంద్రుగొండ, జనవరి 10 - ప్రభాతవార్త:*

రాత్రి సమయాల్లో ట్రాక్టర్లు రహదారిపై ప్రయాణిస్తున్న సమయంలో వెనుక వస్తున్న వాహనాలు కనిపించకఉండా ప్రమాదాలు జరుగుతున్నాయని, రేడియం స్టిక్కర్లతో ప్రమాదాలు అరికట్టవచ్చని జూలూరుపాడు సీఐ శ్రీనివాసరావు అన్నారు. చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ట్రాక్టర్లకు వెనుకభాగంలో రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని స్థానిక పోలీసులు చేపట్టారు. ప్రతీ ఒక్క ట్రాక్టర్ యజమాని తమ ట్రాక్టర్‌కు వెనుకభాగంలో రేడియం స్టిక్కర్ వేయించాలని అన్నారు. రేడియం స్టిక్కర్లు వేయడం వల్ల జరిగే లాభనష్టాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మాచినేని రవి, ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.



## పోటీ ప్రపంచంలో వార్త పత్రికకు ప్రత్యేక స్థానం

**- క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్సై మాచినేని రవి**

*చంద్రుగొండ, జనవరి 10 - ప్రభాతవార్త:*



ప్రస్తుత పోటీ ప్రపంచంలో వార్త దినపత్రికకు ప్రత్యేక స్థానం ఉందని ఎస్సై రవి అన్నారు. బుధవారం తన కార్యాలయంలో వార్తా పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వార్తల సేకరణలో అహర్నిశలు శ్రమిస్తున్న విలేఖరులను ఆయన అభినందించారు. ప్రజల కష్టాలను సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను వెలికితీసి ప్రజలకు ప్రభుత్వానికి వారదిలా పత్రికలు పనిచేస్తున్నాయని అన్నారు. వార్తా పత్రికలో వస్తున్న కథనాలు బాగున్నాయని, తాను కూడా వార్తా పత్రిక చదువుతానని అన్నారు. ఈ సందర్భంగా వార్తాపత్రికకు యాజమాన్యానికి విలేఖరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

*కొత్తగూడెం, జనవరి 10 - ప్రభాతవార్త:*



నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలం ద్వారా పోరాటం చేస్తున్న వార్తా దినపత్రిక ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒక సంచలనం సృష్టిస్తోందని స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి హరిబాబు అన్నారు. స్వేరోస్ జిల్లా కార్యాలయంలో ఆయన వార్తా పత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వార్తా పత్రిక యాజమాన్యానికి, విలేఖరులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. యారో ఎంటర్‌ప్రైజెస్ మేనేజర్ శ్రీనివాస్, వార్తా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, పాల్వంచ క్రైం రిపోర్టర్ సయ్యద్ వలీ పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

*జూలూరుపాడు, జనవరి 10 - ప్రభాతవార్త:*

మండలంలోని పాపకొల్లు కాంప్లెక్స్ హెచ్‌ఎం మీరా ఆధ్వర్యంలో పాపకొల్లు హైస్కూల్‌లో గెజిటెడ్ హెచ్‌ఎంగా పనిచేసి ముచ్చర్లకు వెళ్లిన గుగులోత్ వెంకట్‌కు ఘన సన్మానం జరిగింది. పాపకొల్లు కాంప్లెక్స్ ఉపాధ్యాయుడు, పాపకొల్లు హైస్కూల్ నుంచి బాబులాల్ ఆళ్లపల్లి స్కూల్‌కు బదిలీపై వెళ్లడం జరిగింది. బేతాలపాడు యూపీఎస్ నుంచి చంద్రశేఖర్‌రావు, వెంకటేశ్వర్లు బదిలీపై చంద్రుగొండకు వెళ్లడం, బిట్టుతండా స్కూల్ నుంచి విజయ కాకర్లకు బదిలీపై వెళ్లడం జరిగింది. వీరిని సన్మానించి శాలువ కప్పి సత్కరించారు. వారి సేవలను కొనియాడారు.

# డీఎంహెచ్‌వో అవినీతి,అక్రమాలు, దుర్వినియోగంపై విచారణ జరిపించాలి

*కొత్తగూడెం, జనవరి 10 - ప్రభాతవార్త:*



జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి జేవీఎల్ శిరీష అవినీతి, అక్రమాలు, దుర్వినియోగం గురించి విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ రాజేష్ నాయక్ అన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి దామోదర రాజనర్సింహాను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఖమ్మం జిల్లాకు చెందిన లెప్రసీ ప్రోగ్రాం అధికారిని భద్రాద్రి జిల్లాకు వర్క్ ఆర్డర్‌పై నియమింపబడి జిల్లాలో సీనియర్ అధికారులు ఉన్నప్పటికీ తాను అగ్రవర్ణానికి చెందిన వారు కావడం వల్ల జిల్లాలో గతంలో ఉన్న అదే సామాజిక వర్గానికి చెందిన వారు మంత్రిగా ఉండటం వల్ల సిఫార్సు చేయించుకొని పదవి వెలగబెడుతున్నారని, ఈ విషయాలపై పూర్తి విచారణ జరిపించాలని కోరారు.

## మావోయిస్టులపై పోలీసులు డేగకన్ను

### సమాచారం మాకు-బహుమతి మీకు ఎసై రతీష్


*ఆళ్లపల్లి జనవరి10ప్రభాతవార్త:*



ఏజెన్సీ గ్రామాలలో ఆదివాసులను ఆసరా చేసుకోని అబివృద్ధికి అడ్డుకట్ట వేస్తున్నా మావోయాస్టులు కనబడితే తక్షణమే పోలీసుశాఖకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ రతీష్ అన్నారు.బుదవారం మండలంలో అన్ని గ్రామాలలో మావోయిస్టుల అగ్రనేతల పొటోల వాలు పోస్టర్లను వేసి ప్రజలకు ఈ వాల్‌పోస్టర్లో వ్యక్తులు కనపడితే తక్షణమే సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచుతామని వారికి తగిన పారితోషకం ఉంటుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నియమనిష్టలతో ఆచరించే దీక్ష అయ్యప్పస్వామి దీక్ష: కొత్వాల

*పాల్వంచ, జనవరి 10 - ప్రభాతవార్త:*



నియమనిష్టలతో కఠోర నియమాలతో ఆచరించే పవిత్రమైన దీక్ష అయ్యప్పస్వామి దీక్ష అని డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో స్వాముల ఇరుముడి కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొన్నారు. దీక్షతో మానసికంగా పరిపక్వత చేకూరుతుందన్నారు. దేవాలయ ప్రధాన పూజారి మాధవన్ నంబూద్రి ఇరుముడులు కట్టారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి, దేవాలయ కమిటీ సభ్యులు బందెల శ్రీనివాస్, కనగాల రాంబాబు, వజ్జల రాము, దారా చిరంజీవి, బాలాజీ పాల్గొన్నారు.

## సీఎండీని కలిసిన కాంగ్రెస్ నాయకులు

*కొత్తగూడెం, జనవరి 10 - ప్రభాతవార్త:*



సింగరేణి సీఎండీగా బాధ్యతలు చేపట్టిన బలరాంను జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు తోట దేవీప్రసన్న మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు. ఏనుగుల అర్జున్‌రావు, ఆం తోటి పాల్, ఆనంద్‌రావు, దివ్య, శ్రీలక్ష్మి, సుశీల, రాజు, కుమార్ పాల్గొన్నారు.

## వార్తా పత్రిక ఒక సంచలనం

### - బీజేపీ జిల్లా అధ్యక్షుడు రంగాకిరణ్

*చుంచుపల్లి, జనవరి 10 - ప్రభాతవార్త:*



పత్రికా రంగంలో తనదైన శైలిలో కథనాలు ప్రచురిస్తూ వార్తా పత్రిక ఒక సంచలనం సృష్టిస్తోందని బీజేపీ జిల్లా అద్యక్షుడు కేవీ రంగాకిరణ్ అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో వార్తా పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న పత్రిక వార్తా పత్రిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్తా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, చుంచుపల్లి రిపోర్టర్ డేవిడ్ జాన్సన్ (బాబు), బీజేపీ నాయకులు భూక్యా రాజేష్, సాయిరవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ తెలుగు మహాసభలలో గవర్నర్ చేతుల మీదుగా రాజేష్‌కు సన్మానం

*కొత్తగూడెం, జనవరి 10 - ప్రభాతవార్త:*



అంతర్జాతీయ తెలుగు మహాసభలలో నాగాలాండ్ గవర్నర్ శ్రీలా గణేషన్, హైకోర్టు న్యాయమూర్తి ఆకుల వెంకటశేషసాయి చేతుల మీదుగా కొత్తగూడెం కవి రాజేష్‌ను సన్మానించారు. తెలుగు భాష గొప్పతనాన్ని, తెలుగు భాష వైభవాన్ని రాబోయే తరాలకు అందించాలన్న గొప్ప సంకల్పంతో మాస్ట్రో డా గజల్ శ్రీనివాస్ నిర్వహణలో ఆంధ్రా సారస్వత పరిషత్, చైతన విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 5,6,7 తేదీల్లో రాజమహేంద్రవరంలో జరిగిన రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభలో సాహిత్య రంగంలోకి కనపరుస్తున్న ప్రతిభకు గాను ఆయనకు ఈ అవార్డు దక్కింది. జిల్లాకు చెందిన కవికి అరుదైన గౌరవం దక్కడంతో జిల్లాలోని కళాకారులు, కవులు, పురప్రముఖులు అభినందనలు తెలిపారు.

## జిల్లా ఎస్పీని సన్మానించిన వ్యాపారస్తులు

*కొత్తగూడెం, జనవరి 10 - ప్రభాతవార్త:*



నూతనంగా జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బిరుదురాజు రోహిత్ రాజును కొత్తగూడెం పట్టణ వర్తక, వ్యాపారస్తులు మర్యాద పూర్వకంగా కలిశారు. చిరు వ్యాపారుల సమస్యలను ఎస్పీకి వివరించారు. ఈ కార్యక్రమంలో మొరిశెట్టి భవానీ ప్రసాద్, తాటిపల్లి శంకర్‌బాబు, పల్లపోతు శ్రీనివాస్, గునిపాటి ఆనంద్, ఆబీద్, అనూఫ్ ఖండేల్వాల్, మొరిశెట్టి అనీష్‌కుమార్‌లు పాల్గొన్నారు.




## పెద్దమ్మతల్లి ఆలయంలో రుద్రహోమం

*పాల్వంచ అర్బన్, జనవరి 10 - ప్రభాతవార్త:*



మండలంలోని కేశవాపురం – జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం పెద్దమ్మతల్లి ఆలయంలో ఈవో రజనీకుమారి ఆదేశాల మేరకు బుధవారం మాసశివరాత్రిని పురస్కరించుకొని రుద్రహోమం నిర్వహించారు. ఆలయ ఆవరణలోని యాగశాలలో నిర్వహించిన తర్వాత ముందుగా మేళతాళాలతో, వేదమంత్రాలతో అమ్మవారి, స్వామివారి ఉత్సవమూర్తులకు పూజలు చేశారు. ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## వార్తాపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వైద్యురాలు

*పాల్వంచ క్రైం, జనవరి 10 - ప్రభాతవార్త:*



వార్తా తెలుగు దినపత్రిక నూతన సంవత్సర 2024 క్యాలెండర్‌ను పాల్వంచలోని శ్రీరక్ష జనరల్ అండ్ మెటర్నిటి ఆస్పత్రి నిర్వాహకురాలు డాక్టర్ స్వాతి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వార్తా పత్రికకు, విలేఖరులకు, యాజమాన్యానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న పత్రిక వార్తా పత్రిక అని అన్నారు. అదే విధంగా పాల్వంచ మండలం పాండురంగాపురం తండా సర్పంచ్ అజ్మీరా జగదీష్ చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వార్తా పత్రికకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వార్తా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, పాల్వంచ క్రైం రిపోర్టర్ సయ్యాద్ వలీ పాల్గొన్నారు.

## ఘనంగా అయోధ్య అక్షితల పంపిణీ కార్యక్రమం

*పాల్వంచ, జనవరి 10 - ప్రభాతవార్త:*

పాల్వంచ రాంనగర్‌లోని చెరుకూరి పార్వతి ఆధ్వర్యంలో శ్రీ సీతారామ సేవాదళ్ సభ్యులు అయోధ్య శ్రీ సీతారాముల వారి అక్షితలు శిశుమందిర్ స్కూల్ వద్ద నుంచి మేళతాళాలతో ఊరేగింపుగా టీటీడీ కల్యాణ మంటపం మీదుగా మార్కెట్ నుంచి రాంనగర్‌లోని గడపగడపకు అక్షితలు పంచడం జరిగింది. కొంతమంది భక్తులు అక్షితల కోసం ఊరేగింపుగా దగ్గరకు వచ్చి భక్తితో అక్షితలు స్వీకరించారు. కోలాటం శ్రీలక్ష్మి, చలువాది రాజ్యలక్ష్మి, పావని, చిరునోముల బిందు, సీతామాలక్ష్మి, విజయ పాల్గొన్నారు.



# ఆయిల్‌ఫెడ్‌లో ఆశ్రిత పక్షపాతం

**ఓ సంఘ ప్రముఖునికి రహదారి మంజూరు**

**అశ్వారావుపేటలో రూ.5.65లక్షల పేమెంట్లు**

**అసలు దారులు లేని తోటలను వదిలేశారు**

**పలుకుబడి గల వారికే పట్టువస్త్రాలు**

**ఆలస్యంగా వెలుగు చూసిన సిఎస్ఆర్ నిధుల వ్యవహారం**



**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

ఆయిల్‌ఫెడ్ లో రోజుకొక వ్యవహారం రోడు కెక్కుతున్నది. "కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్ (సిఎస్ఆర్)" నుంచి గత ఏడాది అశ్వారావుపేటలోని ఒక లీడర్ తోటలోకి రహదారి మరమ్మతు కోసం ఏకంగా రూ.5లక్షల65వేల627 మంజూరు ఇచ్చిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. అశ్వారావుపేట-భద్రాచలం ప్రధాన రహదారి నుంచి లోపలికి(ఊట్లపల్లి వెళుతుంటే ఎడమవైపు) కిలోమీటర్‌కి పైగా గోతులను పూడ్చేందుకు ఈ నిధులు ఖర్చు చేశారు. దీన్ని ఇంజనీర్లు "పార్ట్‌లీ హోల్స్" అని నామకరణం చేశారు. అంటే పాక్షిక గుంతలన్నమాట. దీన్ని బట్టి ఏమర్థమవుతున్నది. కొద్దో గొప్పో ఈ తోటల్లోకి అప్పటికే దారులు ఉన్నాయని సమాఖ్య ఇంజనీరింగ్ విభాగమే అంగీకరిస్తున్నది. 2013-భారత కంపెనీ చట్టంలోని సబ్‌సెక్షన్ 1 ఆఫ్ సెక్షన్135 (2014-2019 సవరణల) ద్వారా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఏక్టివిటీలు తప్పనిసరి. ఈ క్రమంలోనే అశ్వారావుపేట-అప్పారావుపేట ల్లో రెండు శక్తివంతమైన పామాయిల్ ఫ్యాక్టరీలు పనిచేస్తున్నాయి కాబట్టి, ఇక్కడి పారిశ్రామిక వాడల్లో యాజమాన్యం కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు డబ్బు ఖర్చు చేయవచ్చు. అందులో తప్పులేదుకూడా. ఐతే సదరు లీడర్ తోటలోకి ఇచ్చిన మంజూరీనే ఇప్పుడు వివాదమవుతున్నది. ఎందుకంటే అందుకు బలమైన కారణం ఉన్నది. పై వాక్యంలో "పార్ట్‌లీ హోల్స్" అనే ప్రస్తావన తెచ్చాం కదా. దాన్ని ఇప్పుడు విశదీకరిద్దాం. పామాయిల్ ఫ్యాక్టరీల పరిసరాల్లో సిఎస్ఆర్ ఏక్టివిటీ కింద నిధులు ఖర్చు చేశామని ఫెడరేషన్ చెప్పి తప్పించుకుంటుంది. కానీ ఇక్కడే వాళ్ళు ఒక ప్రశ్నకు సమాధానం చెప్పాలి. ఆమధ్యన నాటి ఛైర్మెన్ కంచర్ల.రామకృష్ణారెడ్డి అశ్వారావుపేట సందర్శించినప్పుడు.,చాలామంది రైతులు ఒక ప్రతిపాదన ఆయనముందుకు తెచ్చారు. తమ పామాయిల్ తోటలనుంచి గెలలను బయటికి తెచ్చుకోవడానికి కనీస పుంత దారులు కూడా లేవని, అందువల్ల సిఎస్ఆర్ నిధుల నుంచి మార్గాలు ఏర్పాటు చేయమని విజ్ఞప్తి చేశారు. ఈక్రమంలో ఆయన మేనేజర్ బాలకృష్ణని వెంటేసుకుని గుర్రాలచెర్వు చుట్టుపక్కల గ్రామాలను పరిశీలించారు. నిజంగానే చాలా చోట్ల రైతులకు మార్గాలు లేక అవస్థలు పడుతున్నారు. ఇలాంటి స్థితిలో వాళ్ళందరినీ వదిలేసి పలుకుబడి ఉంది కదా అని ఫెడరేషన్ నిధులను ఇలా వినియోగించుకోవడం పట్ల రైతులు నొసలు చిట్లిస్తున్నారు. ఏదో ఒక దారి ఉన్నది కదా.,అసలు లేని వాళ్ళకి ప్రాధాన్యత ఇవ్వాల్సింది పోయి పక్షపాతంగా కేటాయింపులు చేసుకోడానికి వీళ్ళకున్న అధికారమేంటని నిలదీస్తున్నారు. అంతేకాదు కంపెనీ ఏక్ట్‌లో సిఎస్ఆర్ నిధుల ఖర్చుకు 6 పాయింట్‌లో మార్గదర్శకాలు కూడా నిర్దేశింపబడ్డాయి. ఇండస్ట్రీకి సంబంధించి ఆరోగ్యకర పోటీ సానుకూలతలను పెంపొందించుకోవడం, అమ్మకాలు-లాభాలు వంటి అంశాల్లో అవసరమైన మేర ఆదాయాల్లో 2శాతాన్ని ఈ రూపంలో ఖర్చు చేయడం, నాణ్యమైన ఉత్పత్తికోసం కూడా వెచ్చించడం, నిర్వహణా వ్యయాన్ని(ఆపరేషన్ కాస్ట్ సేవింగ్) వీలైనంత తగ్గించడానికి ఉద్దేశించడం, బ్రాండ్ ఇమేజ్ వృద్ధికి-అదేసమయంలో మానవవనరుల అభివృద్ధి ఇలాంటి ప్రధాన అవసరాలకు మాత్రమే ఈ ఫండ్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టంగా చెప్పారు. అంతే తప్ప ఛైర్మెన్‌గిరి మన చేతుల్లో ఉందికదా.,నాకు నచ్చినవాళ్ళకి పట్టుబట్టలు కడతానంటే వీలుకాకపోవచ్చు. ఇక్కడొక విషయాన్ని గమనించాలి. ఈ విషయం ఇప్పటిదాకా బయటికి రాలేదు. అక్టోబర్-25న కాంట్రాక్టర్‌కి బిల్లయింది. జిఎస్‌టి పోను రూ.4లక్షల76వేల709 ల పేమెంటు అందింది. మొత్తంగా రూ.5లక్షల65వేల627. మరి ఇంత డబ్బుతో అక్కడ జరిగిన పనులేమిటో నాణ్యతా ప్రమాణాలేమిటో కూడా పరిశీలించాల్సి ఉన్నది.

**జెఈ సిద్దు వివరణ:**

దీనిపై ఆయిల్‌ఫెడ్ ఇంజనీర్ సిద్దుని ప్రభాతవార్త వివరణ కోరగా, పార్ట్‌లీ హోల్స్ ని పూడ్చేందుకు ఫెడరేషన్ ఈ నిధులు మంజూరు ఇచ్చిందని అన్నారు. ఒక అడుగు మందంతో పక్కా గ్రావెల పోసేందుకు నిర్దేశించామని, బిల్లులు ఎప్పుడో ఇచ్చేశామన్నారు. అనేకచోట్ల పామాయిల్ తోటల్లోంచి అసలు దారులు లేని వాటిని వదిలేసి ఇక్కడ మంజూరు ఎలా ఇచ్చారని అడగ్గా అది తన చేతిలో లేని అంశమన్నారు. రైతుల కష్టాన్ని ఇలా వాడేశారన్నమాట. యాదాద్రి జిల్లాలోనూ అదే కదా. అక్కడ ఏకంగా పశువైద్యశాల భవనాన్నే నిర్మించారు. ఆ చుట్టుపక్కల పామాయిల్ అభివృద్ధి ఎంత ఉన్నదో తెలియంది కాదు. పలుకుబడిగల వాడితే రాజ్యం. అప్పారావుపేట ఫ్యాక్టరీకి అనుకుని ఉన్న ఈ గ్రామంలో ఇప్పుడు 500మీటర్ల డ్రెయిన్ నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇదిగో సిఎస్ఆర్ ఏక్టివిటీ అంటే ఇది.

# సమస్యల పరిష్కారానికి కృషి

**- కృతజ్ఞత సభలో ఎమ్మెల్యే కూనంనేని**



**పాల్వంచ, జనవరి 10 - ప్రభాతవార్త:**

పాల్వంచ మండలం బంద్రుగొండలో బుధవారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృతజ్ఞత సభను ఏర్పాటు చేశారు. పంచాయతీ సర్పంచ్ వగ్గెల పద్మ ఆధ్వర్యంలో జరిగిన సభలో పంచాయతీలో నెలకొన్న సమస్యలను వివరించారు. బంద్రుగొండలో స్కూల్ ఆవరణ చుట్టూ ప్రహరీగోడ, పంచాయతీ పరిధిలో పశువుల ఆస్పత్రి, ప్రభుత్వ ధాన్యం, మినీ గోడౌన్, రేషన్‌షాపు ఏర్పాటు చేయాలని, మొర్రేడువాగుకు లిఫ్టు ఇరిగేషన్ ఏర్పాటు చేసి వ్యవసాయ భూములకు సాగునీరు అందించాలని, బంద్రుగొండ, కోయగట్టు గ్రామాలకు అంగన్‌వాడీ బిల్డింగ్‌లు మంజూరు చేయాలని కోరారు. వీటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కూనంనేని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కాంగ్రెస్, సీపీఐ నాయకఉలు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారంలో 'వార్త' కు ప్రత్యేక స్థానం

**- నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పాల్వంచ సీఐ వినయ్‌కుమార్**

**పాల్వంచ క్రైం, జనవరి 10 - ప్రభాతవార్త:**

ప్రజల సమస్యల పరిష్కారంలో వార్తా పత్రిక ప్రత్యేక స్థానం సాపదించుకుందని వార్తలో వస్తున్న కథనాల ద్వారా ఎన్నో సమస్యలు మా దృష్టికి వస్తున్నాయని పాల్వంచ సీఐ వినయ్‌కుమార్ అన్నారు. వార్తా దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పత్రికా రంగంలో వార్త తెలుగు దినపత్రిక తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సాపదించుకొని నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే ఉందని అన్నారు. తమ కలం ద్వారా ప్రజల సమస్యలను బయటికి తీసి అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు నిరంతరం శ్రమిస్తున్న విలేఖరుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్తా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, పాల్వంచ అర్బన్ రిపోర్టర్ రఘు, పాల్వంచ క్రైం రిపోర్టర్ సయ్యద్ వలీ పాల్గొన్నారు.

## మావోయిస్టుల సమాచారం ఇస్తే నగదు బహుమతి

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 10 :**



మణుగూరు సబ్ డివిజన్ పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో బుధవారం పినపాక ఏజెన్సీ ప్రాంతంలో మావోయిస్టుల సమాచారం కోసం సమాచారం మాకు బహుమతి మీకు అనే వాల్ పోస్టర్లను ఏర్పాటు చేసి అంటించారు. మణుగూరు సబ్ డివిజన్‌లోని మణుగూరు, ఏడూళ్ల బయ్యారం, అశ్వాపురం, కరకగూడెం పోలీస్టు స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో వాల్ పోస్టర్లు అంటించారు. ఎనిమిది మంది మావోయిస్టుల ఫోటోలు, నగదు బహుమతి ఇందులో తెలిపారు. మణుగూరు మండల కేంద్రంలో పలు చోట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో ఎస్సై శ్రీనివాస్ వాల్ పోస్టర్లను అంటించారు. మావోయిస్టు సమాచారం తెలిపిన వారికి తగిన బహుమతి ఇవ్వనున్నట్లు, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు.

## ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ విజయవంతం చేయండి: ఆర్డీవో

**చంద్రుగొండ, జనవరి 10 - ప్రభాతవార్త:**



ప్రజాపాలనకు వచ్చిన ధరఖాస్తుల డేటా ఎంట్రీని వేగ వంతం చేయాలని కొత్తగూడెం ఆర్డీవో శిరీష మండల అధికారులను ఆదేశించారు. చంద్రు గొండ ఎంపీడీవో , తహసీల్దార్ కార్యాల యాల్లో ప్రజాపాలన ధరఖాస్తుల డేటా ఎంట్రీ తీరును ఆమె బుధవారం పరిశీలించారు. ఎంపీడీవో రేవతితో మాట్లాడుతూ... మండలంలోని అన్ని పంచాయతీల నుంచి వచ్చిన ధరఖాస్తుల్లో ఇప్పటి వరకు ఎన్ని డేటా ఎంట్రీ చేశారని అడిగారు. ఇప్పటి వరకు 8 వేల ధరఖాస్తులు పూర్తయ్యాయని, రెండు వేలు పూర్తి కావాల్సి ఉందని, ఇప్పటి వరకు పది పంచాయతీలకు చెందిన ప్రజాపాలన ధరఖాస్తులు డేటా ఎంట్రీన పూర్తైందనానరు. మిగిలిన నాలుగు పంచాయతీల ధరఖాస్తులను కూడా వేగవంతం చేస్తామన్నారు. డేటా ఎంట్రీ విధానం ఎలా జరుగుతుందో ఆమె అడిగి తెలుసుకున్నారు. ఆమెతో పాటు చంద్రుగొండ తహసీల్దార్ సాదియా పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి





## ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం, జనవరి 10, ప్రభాతవార్త ః**
ఖమ్మం జిల్లాలో చేపడుతున్న ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ బుధవారం పేర్కొన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు, బుగ్గవాడు సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణపై కలెక్టర్, ఇర్రిగేషన్, రెవిన్యూ అదికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రాజెక్టుల పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీతారమ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్టు పాలేరు లింక్ కాల్వ కింద చేపట్టాల్సిన 1717,35ఎకరాలకు గాను, 1570ఎకరాల భూసేకరణ పూర్తి చేసి అవార్డు పాస్ చేయడం జరిగిందన్నారు. శ్రీరామ్‌సాగర్ ఫ్యాకెజీ 53, ప్యాకెజీ 54కు గాను ఖమ్మం జిల్లా పరిధిలో ఇంకనూ 34.20ఎకరాల భూసేకరణ పూర్తి చేయవలసి ఉన్నదన్నారు. ఇట్టి భూసేకరణ పనులు పూర్తి చేసి, పాలేరుకు గోదావరి జలాలను తరలించేందుకు చర్యలు వేగవంతం చేయాలన్నారు. స్తుపల్లి ట్రంక్ కాల్వకు గాను 325.30ఎకరాల భూసేకరణ పూర్తి చేసి అవార్డు పాస్ చేశామన్నారు. మున్నేరు ప్రొటెక్షన్ వాల్ నిర్మాణ నిమిత్తం వ్యవసాయ, వ్యవసాయేతర భూమి ఎంత సేకరించాలో నివేదిక సమర్పించాలన్నారు. వ్యవసాయేతర భూమిని గజాల్లో వ్యవసాయ భూమిని ఎకరాల్లో చూపాలన్నారు. ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు చెల్లించాల్సిన పరిహారం గ్రామంల వారీగా సమీక్ష చేశారు. త్వరితగతిన అవార్డు పూర్తి చేసి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఇర్రిగేషన్ శాఖాధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్, ఇరిగేషన్ సీఇ విద్యాసాగర్, డిప్యూటీ సీఇ దన్‌కుమార్‌రెడ్డి, ఎస్‌ఇలు ఆనంద్, శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీవోలు జి గణేష్, అశోక్, చక్ర వర్తి, ఎస్డీసి ఎం రాజేశ్వరి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఇర్రిగేషన్ ఇఇలు, కలెక్టరేట్ భూసేకరణ విభాగ పర్యవేక్షకులు రంజిత్, ఇర్రిగేషన్, రెవిన్యూ అధికారులు ఉన్నారు.






## త్రివేణిలో ముగ్గుల పోటీ

**ఖమ్మం విద్యా విభాగం, జనవరి 10, ప్రభాతవార్త ః**



సంక్రాంతి పండుగ సందర్భంగా త్రివేణి పాఠశాల ఖమ్మంలో విద్యార్థుల తల్లి దండ్రులకు ము గ్గుల పోటీలు బుధవారం ని ర్వహించారు. ఈ సందర్భంగా స్త్రీలకు ముగ్గుల పోటీ వ ు ర ం ఛ / ల క ం పతంగులు తయారు చేయడంలోనూ పోటీలను నిర్వహించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ఈ పోటీలో పాల్గొని పాఠశాల ఆవరణలో రంగురంగుల రంగవల్లులతో సంక్రాంతి శోభను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డా॥ గొల్లపూడి వీరేంద్రచౌదరి, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తాఫా, అశోక్, క్యాంపస్ ఇన్‌చార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మేదరమెట్ల వెంకటయ్య కుటుంబానికి కందాళ పరామర్శ

**ఖమ్మం రూరల్, జనవరి 10, ప్రభాతవార్త**
ఖమ్మం రూరల్ మండలంలోని కామంచికల్ పంచాయతీ పరిధి ముత్యాలగూడెం గ్రామంలో ఇటీవల మరణించిన మేదరమెట్ల వెంకటయ్య చిత్ర పటానికి మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి బుధవారం పూలమాల వేసి నివాళ్లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేసి వారి కుమారులు శ్రీనివాసరావు, కాంతారావును ఓదార్చి మనో ధైర్యాన్ని కల్పించారు.

# మంత్రి తుమ్మలకు వివేకానంద కాలనీ వాసుల వినతి



## మంత్రి తుమ్మల అధికారులకు ఆదేశం
## మంత్రికి కాలనీ వాసుల కృతజ్ఞతలు

**ఖమ్మం రూరల్, జనవరి 10, ప్రభాతవార్త**
ఖమ్మం నగరంలోని రాపర్తినగర్ వివేకానంద కాలనీ వాసులు తమ కాలనీలో సమస్యలపై రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఖమ్మం సిటిలోని 58 డివిజన్లలో 8వ నెంబర్ కాలనీలో సిసి రోడ్డు లేక వర్షాకాలం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, గత ప్రజాప్రతి నిధులను పలుమార్లు కలిసి విన్నవించినా పట్టించుకోలేదని వివరించారు. సానుకూలంగా స్పదించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాలనీవాసుల వినతిపత్రంపై సంతకం చేసి మున్సిపల్ కమినర్ ఆదర్శ్ సురభిని కలవమని సూచించారు. వెంటనే కాలనీ వాసులు కొప్పుల చంద్రశేఖర్ ఆధర్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభిని ఆయన ఛాంబర్‌లో కలిసి తమ సమస్యలు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఆయన వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాలనీ సమస్యలపై తక్షణమే స్పందించి వెంటనే అధికారులను ఆదేశించినందుకు గాను మంత్రి తుమ్మలకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కొప్పుల చంద్రశేఖర్, భాస్కర్, రామారావు, చారి, కిలారు అంజిబాబు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఐటీసీ రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా ఔదార్యం

## -ప్రభుత్వ పాఠశాల,కళాశాలకు 5ంటాయిలెట్స్ తలుపులు అమరిక



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
ఐటీసీ రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర, సారపాక వారి ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండలంలోని ప్రభుత్వ బాలికల రెసిడెన్షియల్ స్కూల్, కళాశాలలో ప్రిన్సిపల్ విజ్ఞప్తి మేరకు పాడైపోయిన 5 టాయిలెట్ డోర్‌లను తొలగించి వాటి స్థానంలో కొత్త తలుపులను అమర్చారు. దీంతో స్కూల్ బాలికలు సంతోషం వ్యక్తం చేస్తూ కళాశాల ప్రిన్సిపాల్, టీచర్, సిబ్బందికి రోటరీ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రస్తుత ఐటీసీ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జయంత్‌కుమార్‌దాస్, సెక్రటరి కే.వీ.ఎస్.గోవిందరాజులుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఐటీసీ యూనిట్ హెడ్ సిద్ధార్థ మహంతి, చెంగల్‌రావు, ప్రఫుల్ల, యాగి చంద్రశేఖర్, నాగ మల్లేశ్వరరావు, ప్రతాప్, సుధాకర్, సత్యనారాయణ, వీర్రాజు, రమేష్, ఇతర రొటరియన్‌లు ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడుతూ .. ఇటువంటి కార్యక్రమంలో సమాజానికి ఎంతో అవసరమని, ఇటువంటి సేవా కార్యక్రమానికి ఐటీసీ రోటరీ క్లబ్ ఎప్పుడు తోడుగా ఉంటుందని, అంతేకాకుండా తలుపులను సక్రమంగా ఉపయోగించుకోవాలని అన్నారు.




## ట్రక్కులకు స్టిక్కర్లు అంటించిన పోలీసులు

కరకగూడెం,ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగాంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్‌పి రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు బుధవారం కరకగూడెం ఎస్ఐ రాజారాం ట్రాక్టర్,ఇతర వాహనాల యజమానులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి మండల పరిధిలోని ట్రాక్టర్ల ట్రక్కుల వెనుక భాగాన రేడియం స్టిక్కర్లను అంటించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ..హెవీ వేహకల్స్ వెనుక నుంచి వచ్చే వాహనదారులకు స్పష్టంగా కనిపించే విధంగా స్టిక్కర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతూ పాధచారులకు ఇంబ్బదులు కలిగించే విధంగా ప్రవర్తించే ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు..ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో పోలీసులకు సహకరించాలని కోరారు.

## ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు తప్పనిసరి

అశ్వాపురం,జనవరి10,ప్రభాతవార్త.



రోడ్డుప్రమాదాలను నివారించే చర్యలలో భాగంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్‌రాజు ఐపిఎస్ ఆదేశాలతో మణుగూరు సబ్‌డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రాఘవేంద్రరావు సూచనలతో బుధవారం అశ్వాపురంలోని బస్టాండ్ ఆవరణలో అశ్వాపురం పోలీసుల ఆధ్వర్యంలో ట్రాక్టర్ల ముందుభాగంలో మరియు ట్రక్కు వెనుకభాగంలో రేడియం స్టిక్కర్లు అంటించారు.ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ ట్రాక్టర్ల వెనుకనుండి వచ్చే వాహనదారులకు కనిపించే విధంగా రేడియం స్టిక్కర్లు అంటించాలని ట్రాక్టరు యజమానులకు సూచించారు.మితిమీరిన వేగంతో వాహనాలను నడిపి సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగించేవారిపై కఠినచర్యలు చేపడతామన్నారు.ప్రతి వాహనం దారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని తెలిపారు.రోడ్డు భద్రత భాగంలో పోలీసులు తీసుకునే చర్యలకు ప్రజలు సహకరించాలని కోరారు.

## రాయితీ ట్రాఫిక్ చలాన్ల చెల్లింపులకు గడువు పొడిగింపు

అశ్వాపురం,జనవరి10,ప్రభాతవార్త.



రాయితీ ట్రాఫిక్ చలాన్ల చెల్లింపులకు ఈ నెలాఖరు వరకు ప్రభుత్వం గడువు పొడిగించినట్లు సీఐ రవీందర్ తెలిపారు. ముందుగా ఈ నెల 10వ తారీఖువరకు గడువు విధించిన ప్రభుత్వం జనవరి నెలాఖరు వరకు గడువు పొడిగించింది.ద్విచక్ర వాహనాలకు ఆటోలకు 80శాతం,ఆర్టీసీ బస్సులకు 90శాతం,ఇతర వాహనాలకు 60శాతం ప్రభుత్వం రాయితీ కల్పించిందని వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారు ఎలక్టోరల్ నమోదు చేసుకోవాలి

-మణుగూరు

తహసీల్దార్ వి.రాఘవరెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 10 :



గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారు ఎలక్టోరల్ నమోదు చేసుకోవాలని మణుగూరు తహసీల్దార్, సహాయ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి రాఘవరెడ్డి తెలిపారు. ఆయన బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆల్ పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికల చేపట్టాల్సి ఉందని, ఎన్నికల నిర్వహణకు ఆల్ పొలిటిక్ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గతంలో ఓటు పొందినప్పటికీ కూడా మరల ఓటు కోసం కొత్తగా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటర్ లిస్టు ఎప్పటికప్పుడు ఫ్రెస్ ఎన్‌రోల్‌మెంట్ చేసుకోవాల్సిందే అన్నారు. 2023 నవంబర్ 1 తేదీకి కనీసం మూడు సంవత్సరాలు ముందుగా గ్రాడ్యుయేషన్, తత్సమాన అర్హత పూర్తి చేసి ఉండాలన్నారు. ధరఖాస్తు ఫారమ్ 18 ద్వారా మాన్యువల్‌గా గాని, వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో గాని నమోదు చేసుకోవాలన్నారు. ్రనమోదుకు దరఖాస్తుతోపాటు గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణతా దృవీకరణ పత్రం ప్రతి గెజిటెడ్ అధికారితో అటెస్టెడ్ చేయించాలని, ఫొటో గ్రాప్, అసెంబ్లీ నియోజకవర్గం ఎపిక్ కార్డు ప్రతిని జత చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పలు రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 10 :



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్యలు మర్యాదపూర్వంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పినపాక, భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి, సమస్యలతోపాటు పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు.

## అయ్యప్పల ఇరుముడి పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 10 :



మణుగూరు మండల కేంద్రంలోని మణికంఠనగర్ నందు గల బ్రహ్మం గారి పీఠంలో బుధవారం అయ్యప్పల ఇరుముడి పూజ కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మణుగూరు తహసీల్ధార్ రాఘవరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన గణేష్‌రెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 10 :



రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని హైదరాబాద్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 10 :



మణుగూరు బార్ అసోషియేషన్ న్యాయవాదులకు స్టేట్ బార్ కౌన్సిల్ జారీ చేసిన సర్టిఫికేట్ ఆఫ్ ప్రాక్టీస్(సీవోపీ)లను మణుగూరు ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు బుధవారం అందజేశారు. అనంతరం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించి న్యాయవాదులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ దుర్గాభాయ్, బార్ అసోషియేషన్ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్, కందిమల్ల నర్సింహారావు, కుర్మ విజయ్‌రావు, సరస్వతి, శైలజా, కవిత, కిషన్‌రావు, నగేష్‌కుమార్, సర్వేశ్వర్‌రావు, చొక్కయ్య, భాస్కర్, నగేష్, వెంకట్, మధు, సంధ్య, వాసవి, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 10 :



మణుగూరు మండలం కేంద్రంలోని రాజీవ్‌గాంధీనగర్‌లో సర్వే నెం.138లో గల ప్రభుత్వ భూమిలో మణుగూరు తహసీల్ధార్ వి.రాఘవరెడ్డి హెచ్చరిక బోరు పెట్టారు. ఎవరైనా ప్రభుత్వ భూమిని ఆక్రమించాలని చూసిన, ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు తొలగించే ప్రయత్నం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సర్వే నెం.138లో సుమారు 30 గుంటలు ప్రభుత్వం భూమిని ఆక్రమించాలని కొందరు చూస్తున్నారని ఈ ప్రభుత్వ భూమి పరిరక్షించేందుకు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్లు బుధవారం తెలిపారు. ఆర్.లీలావతి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాక్టింగ్ క్లర్స్ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 10 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ ఏఐటీయూసీ కార్యాలయం నందు బుధవారం ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్యను మణుగూరు ఏరియా యాక్టింగ్ క్లర్స్ కలిసి తమ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కె.రాజ్‌కుమార్, మిర్యాల రంగయ్య, సీపీఐ రాష్ట్ర నాయకులు బి.అయోధ్యచారి, ఏరియా బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేధిక గోడపత్రిక ఆవిష్కరణ



మరిపెడ,జనవరి10,ప్రభాతవార్త

మున్సిపాలిటి కేంద్రంలోని సీతారాంపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించే చెకుముఖి పరీక్ష గోడ పత్రికను మరిపెడ తహశీల్దారు సైదులు, ఎంపిడివో దన్‌సింగ్‌లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులలో పరిశీలన, ప్రశ్న, అధ్యయన, హేతుబద్ధ ఆలోచనలు, పరిశోధానాశక్తి, శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవడానికి చెకుముకి పరీక్ష నిర్వహించడం హర్షనీయం అన్నారు. మండలంలోని ప్రతి పాఠశాలలో 8,9,10 తరగతి విద్యార్ధిని విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పాఠశాల స్థాయిలో జనవరి 19న, మండలస్థాయిలో 27న, జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 3న, రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి9,11తేదీలలో ఈ పోటీ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధాన ఉపాద్యాయులు రామచంద్రు, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి లింగంపల్లి దయానంద్, మరిపెడ జనవిజ్ఞానవేధిక అధ్యక్షులు బయగాని రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, చెకుముకి జిల్లా కన్వీనర్ ప్రవీణ్, జీవశాస్త్ర ఆర్‌పి సునిత, వెంకన్న, సుభాన్, డాక్టర్ రాజు, రామచంద్రయ్య, వెంకన్న, సుధాకర్, సునిల్‌కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీశైలం, హరి, సైన్స్ ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

------




## ఆప్రెంటీస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి : జీఎం

ఇల్లందు ఆర్బన్,జనవరి, ప్రబాతవార్త10:



నిరుద్యోగ ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్, డిప్లమా పూర్తి చేసిన యువతకు సింగరేణి సహకారంతో చెన్నై సంస్థ అధ్వర్యంలో సంవత్సర కాలం పాటుఅప్రెంటీస్ ద్వార శిక్షణ ఇవ్వన్నుట్లు ఈ అవకాశాన్ని యువత సద్వినియోం చేసుకోవాలని జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. ఈ మేరకు అయన మాట్లాడుతూ, హైద్రాబాద్‌లో ఈ నెల 18 తేదిన ఉదయం 9 గంటల నుంచి సాయంత్ర 5గంటల వరుకు ఇంటర్వ్యూలు నిర్వహించబడనున్నట్లు తెలిపారు. అర్హత కలిగినయువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అప్రెంటీస్ సమయంలో నెలకు ఇంజనీరింగ్ విభాగం వారికి రూ. 9వేలు, నాన్ ఇంజనీరింగ్‌విభాగం వారికి రూ. 8 వేలు చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సామాన్యులపై చలాన్ల భారం

**-టార్గెట్ పూర్తి చేయడానికు ఎడాపెడా చలాన్‌లు వేస్తున్న ట్రాఫిక్ పోలీసులు**

మహబూబాబాద్‌నెహ్రుసెంటర్, ,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసుల అత్యుత్సాహంతో సామాన్యులపై అధికభారం పడుతుంది. రాష్ట్రప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న చలాన్‌లపై రాయితీలు ప్రకటిస్తూ వాహనదారులకు వెసులుబాటు కల్పిస్తుంటే మానుకోటలో కొంతమంది ట్రాఫిక్ పోలీసులు మాత్రం నియమాలకు విరుద్దంగా కమర్షియల్ సెంటర్ల వద్ద నో పార్కింగ్ బోర్డు లేకున్నా ఎడాపెడా చలాన్లు విదిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 9మంగళవారం రోజున ఇందిరాగాంధీ సెంటర్‌లో ఓ ప్రైవేట్ ఆసుపత్రి ముందు పార్క్ చేసి ఉన్న బైక్‌లలో ఒకదానికి మాత్రం నో పార్కింగ్ పేరిట ఫైన్ విదించారు. కాని ఆన్‌లైన్‌లో మాత్రం కేసముద్రం రోడ్‌లోని అంబెద్కర్ కాలనీ వద్ద ట్రాఫిక్ రూల్స్ బ్రేక్ చేసినట్లు చూపిస్తుంది. ప్రభుత్వం చలాన్లపై విదించిన రాయితీ ఈ నెల 10 గడువు ముగుస్తుండడంతో ఏమైనా చలాన్లు ఉన్నాయా అని చెక్ చేసుకోగా ఈ విషయం బయటపడింది. వాస్తవానికి అక్కడే రాంగ్‌రూట్‌లో ఎలిమెంట్ లేకుండా బైక్‌పై వెళ్తున్న వారికి ఫైన్ విదించలేదు. రాంగ్ రూట్‌లో వెళ్తున్న బైక్ నెంబరు బదులు



పార్కింగ్ చేసి ఉన్న బైక్‌కు చలాన్ విదించారు. అయితే ఇలాంటి సంఘటనలు మరెన్ని జరుగుతున్నాయో అని వాహనదారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## కారుణ్య నియామకాలకు ఇంటర్వ్యూలు



ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త10:

ఇల్లందు ఏరియాలో డివైజీఎం పర్సనల్ జీవి మోహన్‌రావు అధ్వర్యంలో బుధవారం అర్హులైన వారికి కారుణ్య నియామకాలకు సంబంధించివారి కార్యాయలంలో ఇంటర్వ్యూలు నిర్వహించారడు. ఈ మేరకు అయన మాట్లాడుతూ, జీఎం జాన్ ఆనంద్ ఆదేశాల మేరకు మేడికల్ ఆన్‌ఫిట్ అయినఉద్యోగుల పిల్లకు ఉద్యోగ కల్పన చేసేందుకు వారికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి వారిని వైద్య పరీక్షల నిమిత్తం రిఫేర్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యాక్రమంలో అధికారులు బొల్ల వెంకటేశ్వర్లు, కృష్ణ, సుధకార్, జవి రవి తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘ చట్టాలపై అవగాహన అవసరం

మహబూబాబాద్,జనవరి10,ప్రభాతవార్త

చట్టాలపై సరైన అవగాహన ఉన్నప్పుడే వాటిని సమర్థవంతంగా అమలు చేయడం సాధ్యమవుతుందని అవగాహన కొసమే శిక్షణ ఉపయోగపడుతుందని జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షిద్ తెలిపారు. బుధవారం ఐడిఓసిలో చట్టాలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను తమ తమ సంఘాలలో అమలు చేసి సంఘాల రికార్డులను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. కాకతీయ సహకార కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. యాకుబ్ పాల్గొని శిక్షణ అర్హులకు సామాగ్రిని అందజేశారు. కాకతీయ సహకార కళాశాల పనితీరు, శిక్షణకు వారు తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాజయ్య, వెంకటేశ్వ ర్లు అద్యాపకులుగా శిక్షణ నిర్వహిం చారు. సహకార సంఘాల చట్టం రూల్స్, సంఘం నియమావళిని



గురించి కులంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ.వి రాజశేఖర్‌రెడ్డి, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్‌లు ఎం. ప్రవీణ్, రాజేష్, సయ్యద్ గౌస్, సినియర్ ఇన్స్పెక్టర్‌లు ఎండి. యాకుబ్అలీ, అఫ్జలుద్దిన్, శ్రీనివాస్, గోపినాథ్, రాణి, శ్రీలక్ష్మి, వివిధ సంఘాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో మరణిస్తే ఫీజు కడితేనే శవం బయటకు

**-నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులను రద్దు చేయాలి**

**-ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్**

మహబూబాబాద్,జనవరి10,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రోజురోజుకు పెరిగిపోతున్న ప్రైవేట్ ఆసుపత్రుల ఆగడాలపై తగు చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా వైద్యాధికారి అంబరిషకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ అతిపెద్ద గిరిజన జిల్లా అయినందున జిల్లాలో ఉన్న అమాయక గిరిజన ప్రజలను ఆసరాగా చేసుకొని కొంతమంది ప్రైవేట్ ఆసుపత్రుల యాజామాన్యాలు వీదికొక ఆసుపత్రిని ఏర్పాటు చేసుకొని వైద్యశాఖ నియమనిబంధనలు పాటించ కుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ సామాన్యుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఆయా ఆసుపత్రుల్లో సరైన సామాగ్రి, మిషనరీస్ లేకున్నా రోగులకు సర్జరీల పేరుతో సరైన సమయంలో సర్జరీలు చేయకుండా రోగులు చనిపోయే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డాడు. చనిపోయిన మృతుల కుటుంబ సభ్యుల నుండి ఆసుపత్రి ఫీజు కడితేనే శవాలను బయటకు పంపించ కుండా నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అదేవిధంగా పలు ఆసుపత్రులకు పార్కింగ్ సౌకర్యం లేకుండా విచ్చలవిడిగా పర్మిషన్‌లు తీసుకుంటూ కనీస నియమనిబంధనలు పాటించకుండా రోగులను ఇబ్బందుల పాటు చేస్తున్నారన్నారు. ఇప్పటి నుండి ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాలు ఆసుపత్రుల్లో రేట్ల



పట్టికను ఏర్పాటు చేసి నియమనిబందనలు పాటిస్తూ అన్ని సౌకర్యాలు ఉన్న ఆసుపత్రులకు మాత్రమే పర్మిషన్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం నిబందనలు పాటించకుండా ఉన్న ఆసుపత్రులను వెంటనే రద్దు చేయాలని లేనిపక్షంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీనాయక్, శ్రీనునాయక్, మల్సూర్‌నాయక్, రమేష్‌నాయక్ పాల్గొన్నారు.

## ఇల్లందు తహశీల్దార్‌కు కలెక్టర్ ప్రసంశం



ఇల్లందు,రూరల్,జనవరి, ప్రబాతవార్త10:

ఇటీవల జరిగిన అసెంబ్లి ఎన్నికల్లో ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విధులు నిర్వహించిన తహశీల్దార్ కోట రవికుమార్‌ని జిల్లా కలెక్టర్ ప్రియాంకఆలా ప్రశంసించారు. ఈ మేరకు అయనకు మెమోటో అందజేసి అయనకు అభినందనలు తెలిపారు. కార్యయలంకు సంబందించిన విధులను సైతం ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

మహబూబాబాద్,జనవరి10,ప్రభాతవార్త

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో జమాండ్లపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎస్. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం స్వయం పరిపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు వివిధ సబ్జెక్టులలో చక్కగా విధులు నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంపుదల కోసమే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వారిలో ప్రతిభను ఇతరులకు చెప్పడానికే ఈ ప్రోగ్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా టి. బ్రహ్మం, కో కన్వీనర్‌గా శ్రీవాణి, మధుసూదనచారిలను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జడ్జిగా రామకృష్ణ, శ్యాంప్రసాద్, చంద్రశేఖర్‌లు వ్యవహరించారు. స్వయం పరిపాలన దినోత్సవంలో డిఈవో మేఘన, ఏఎంవోగా మానస, హెచ్. ఎంగా



ఐశ్వర్యలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, ఎస్ఎంసి చైర్మన్ రమేష్, వార్డు కౌన్సిలర్ బండి ఇందిరావెంకన్న, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి ప్రయాణికుల కోసం బస్సులు ఏర్పాటు : డిఎం



*సత్తుపల్లి,జనవరి 10, ప్రభాతవార్త:*
సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి ఆర్టీసి డిపో నుండి రాష్ట్ర రాజాధాని హైదరాబాదుకు ప్రయాణికుల రాకపోకలకు సరిపడ బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మీ బుధవారం పత్రికలకు తెలిపారు. హిందువులకు ఏడాదికి ఒక్క సారి వచ్చే మూడు రోజుల పాటు జరుపుకునే సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా గమ గ్రామాలకు హైదరాబాదు నుండి వచ్చే ప్రయాణికులకు సరిపడ బస్సులు ఉన్నప్పటికీ మహాలక్ష్మీ పథకం అమలులో ఉన్నందున ప్రయాణికుల రద్ది దృష్ట్యా ప్రయాణికులు అందరూ ఒకే రోజు కాకుండా ముందగా ప్లాన్ చేసుకొని వస్తే బావుంటుందని ఆమె ప్రయాణికులకు సూచించారు. హైదరాబాదు నుండి సంక్రాంతికి పండుగకు ముందుగా వచ్చే ప్రయాణికులకు మరియు పండుగ అనంతరం హైదరాబాదు వెళ్లడానికి ప్రయాణికులు ముందస్తుగా ఒక ప్రణాళిక ప్రకారం వెళితే ప్రయాణికులకు మరియు ఆర్టీసీ సిబ్బందికి ఇబ్బంది లేకుండా ఉంటుందని ఆమె సూచించారు. డిపోలో సరిపడ బస్సులు ఉన్నప్పటికీ ప్రయాణికుల రద్దీకి అనుకూలంగా బస్సులు నడుపడానికి ప్రణాళికలు సిద్దం చేశామని అన్నారు. మహాలక్ష్మీ పదకంతో ప్రయాణికుల రద్దీ పెరిగే అవకాశం ఉ ఒదని, అయినప్పటికీ ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలకుండా వారి వారి గమ్య స్థానాలకు చేర్చే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు డిఎం రాజ్యలక్ష్మీ తెలిపారు.

## ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించిన ఎమ్మెల్యే రాగమయి



*తల్లాడ, జనవరి 10, ప్రభాతవార్త*
తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయాలను స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల పరిషత్, తహశీల్దార్ కార్యాలయాలలో ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన గ్రామ



సభల్లో వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించి, ఇప్పటి వరకు ఎంత మంది దరఖాస్తులు ఆన్‌లైన్ చేశారని స్పెషల్ ఆఫీసర్ ఆంజనేయులును అడిగి తెలుసుకున్నారు. అలాగే తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్మిస్తున్న షెడ్డును పరిశీలించి తహశీల్దార్ వి. రవికుమార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బందే కార్యాలయానికి వచ్చేవారికి ఇబ్బంది లేకుండా వెనుక రేకుల షెడ్డును ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవితో పాటు సిబ్బంది ఎమ్మెల్యేను సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో దగ్గుల రఘుపతిరెడ్డి, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, అనుమోలు బుద్ధిసాగర్, వడ్డే రామారావు, వేమిశెట్టి నాగన్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి, మీర్జా మైబు తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటరీకరణను వేగవంతం చేయాలి

*మరిపెడ,జనవరి10,ప్రభాతవార్త*
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆరు గ్యారెంటి పథకాల్లో భాగంగా ప్రజాపాలనలో స్వీకరించిన ధరఖాస్తుల కంప్యూటరీకరణను వేగవంతం చేయాలని మున్సిపాలిటి కమిషనర్ రాజు అన్నారు. బుధవారం ప్రజాపాలనలో స్వీకరించిన ధరఖాస్తుల కంప్యూటరీకరణను పరిశీలించారు. ప్రతి ఒక్క ధరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి కంప్యూర్‌లలో పొందుపర్చాలన్నారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే సహించేది లేదన్నారు.

## పట్టభద్రులు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

### -ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి రాంబాబు



*అశ్వారావుపేట అర్బన్, జనవరి 10 ప్రభాతవార్త:*
త్వరలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని పట్టభద్రులు తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ), నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి రాంబాబు సూచించారు. బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఓ మాట్లాడుతూ గ్రాడ్యుఏషన్ పూర్తి చేసిన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కు పొందేందుకు గాను 01.11.2020 నాటికి ఏదైనా యూనివర్శిటీలో డిగ్రీ పూర్తి చేసి ఉన్నవారు అర్హులని తెలిపారు. వీరు ది.06.02.2024లోపు దరఖాస్తు ఫారం-18లో నివాస ధృవీకరణతో పాటు డిగ్రీ సర్టిఫికెట్‌లు, ఆధార్, ఫోటో జతచేసి ఆన్‌లైన్‌లో గాని, తహశీల్దార్ కార్యాలయంలో గాని దరఖాస్తు అందజేయాలని అన్నారు. ఇందుకు గాను రాజకీయ ప్రతినిధులు పట్టభద్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్, సిహెచ్‌వి రామకృష్ణ, డిటి ప్రభాకర్, లావణ్య, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## బాల భారతిలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు



*తల్లాడ, జనవరి 10, ప్రభాతవార్త*
స్థానిక బాల భారతి విద్యాలయంలో బుధవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు, భోగి మంటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా భోగి పండుగ వేడుకలు నిర్వహించగా భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కెఎస్‌ఎం విద్యా సంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, జట్పిఎస్‌ఎస్ ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న విద్యార్థుల తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కారక్రమంలో ఎంపిపిఎస్ అన్నారుగూడెం హెచ్ఎం సరోజిని, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు ఐడి కార్డులు, ఇన్సూరెన్స్ సదుపాయం వర్తింజేయాలి

*తల్లాడ, జనవరి 10, ప్రభాతవార్త*
గ్రామపంచాయితీలలో పనిచేస్తున్న కార్మికులు ఐడి కార్డులు, ఇన్సూరెన్స్ సదుపాయం వర్తింపజేయాలని, చాలీ చాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్న తమ కష్టానికి ప్రతిఫలంగా వేతనాలు పెంచాలని కోరుతూ గ్రామపంచాయితీ కార్మికుల సంఘం అధ్యక్షుడు కె. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు. ఎన్నో ఏళ్ళుగా గ్రామపంచాయితీలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలుచేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, దీంతో తన కుటుంబాలు నిర్లక్ష్యానికి బలవుతున్నాయని కార్మికులు కె. శివ, దేవదానం, ఆరోను, ప్రభాకర్, కె. రాములు, షేక్ అఫ్జల్, ఇమ్మడి రామకృష్ణ తదితరులు వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.




## ఉత్తమ కథగా “ఆరోగ్యం” ఎంపిక




*దమ్మపేట ఏజెన్సీ,జనవరి 10, ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రంలో మాచిరాజు సీతారామయ్య, కీ॥ శే॥ రత్నకుమారి 2022 బాల సాహిత్యం పేరిట నిర్వహించిన బడి పిల్లల కథల పోటీల్లో మండల పరిధిలోని నాగుపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 8వ తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతున్న చాప దినేష్ రాసిన “ ఆరోగ్యం ” అనే కథ ఉత్తమ కథగా ఎంపికైంది. ఈ సందర్భంగా చాప దినేష్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బజ్జూరి సరళ, ఉపాధ్యాయులు, గ్రామస్థుల చేతుల మీదుగా జ్ఞాపికను అందజేసి అభినందించారు. అనంతరం దినేష్ మాట్లాడుతూ తెలుగు టీచర్ సునంద ప్రోత్సాహంతో తాను ఈ బహుమతిని గెలిచారని ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలికి, పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా దీపోత్సవం



*దమ్మపేట ఏజెన్సీ,జనవరి 10, ప్రభాతవార్త:*
మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో బుధవారం సాయంత్రం మహిళా భక్తులు అర్చకులవారి ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అత్యంత పవిత్రమైన ఈ ధనుర్మాసంలో నాగుపల్లి పరిసర ప్రాంత భక్తులు అంత్యంత భక్తి శ్రద్దలతో దీపోత్సవ కార్యమ్రాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి మహిళా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కందిమళ్ల లక్ష్మీ నారాయణ, పొన్నగంటి వెంకటేశ్వర్లు, బోడక నగేష్,చీకటి బాలాజీ,పొన్నగంటి సూర్యనారాయణ, తాండ్ర వెంకటేశ్వరరావు, అల్లు శ్రీనివాసరెడ్డి, రేవతి, మారగాని వెంకటేశ్వరరావు, ఇస్లావత్ శ్రీనివాస్‌తదితరులు పాల్గొన్నారు.

## కమ్మేసిన పొగమంచు వాహన దారుల ఇక్కట్లు



*అశ్వారావుపేట రూరల్, జనవరి 10 ప్రభాతవార్త:*
మండల కేంద్రం అశ్వారావుపేటతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం పొగమంచు కమ్మేసింది. తెల్లవారుజామునుండి దాదాపు 8.30గంటల వరకూ మంచు అధికంగా కురవడంతో రహదారులను కమ్మేసింది. దీంతో మంచు ప్రభావం అధికంగా ఉండటంతో వాహన దారులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. రహదారులపై దట్టంగా పొగమంచు కమ్ముకోవడంతో వాహన దారులు జాగరూపులై నెమ్మదిగా లైట్‌లను వేసుకొన ప్రయాణం సాగించారు. ఇదే క్రమంలో చలి తీవ్రత కూడా ఉండటంతో చిన్నారులు, వృద్ధులు ఇబ్బంది పడ్డారు.

# ఓటర్ల నమోదు తొలగింపు సక్రమంగా ఉండాలి

**ప్రజా పాలన దరఖాస్తుల**
**ఆన్‌లైన్ నమోదు పరిశీలన**
**80శాతం పైగా ఆన్‌లైన్ పూర్తి**
**అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్**





కారేపలి, జనవరి 10, (ప్రభాతవార్త) : మండల తహశీల్దార్ కార్యాలయంలో ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి ఓటర్ల నమోదు తొలగింపు ప్రక్రియ పోలింగ్ బూతుల వివరాలను బుధవారం ఖమ్మం అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. 18సంవత్సరాలు నిండిన ప్రతీ పౌరునికి ఫారం-6 ద్వారా ఓటరుగా తమ పేరును నమోదు చేసుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్ళి సర్వే ద్వారా ఓటరు నమోదు చేయాలని, అర్హులైన కొత్త ఓటర్ల పేరు వివరాలతో జాబితా తయారు చేసి వారందరూ నమోదయ్యేలా చూడాలన్నారు. చనిపోయిన వారి వివరాలను సేకరించి జాబితా నుంచి తొలగింపునకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటరు పోలింగ్ బూత్ వివరాలు తహశీల్దార్ సురేష్‌కుమార్, ఉప తహశీల్దార్ లక్ష్మీ, ఆరా నర్సింహారావులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇటీవల నిర్వహించిన 6గ్యారంటి పథకాలకు సంబంధించి ప్రజాపాలన దరఖాస్తులు ఆన్‌లైన్ నమోదు వివరాలను పరిశీలించారు. నిర్దేశించిన తేదీ నాటికి పనులు పూర్తి చేయాలని సూచించారు. సింగరేణి మండలంలో ఇప్పటికే 80శాతం పైగా డేటా లైన్ నమోదు ప్రక్రియ పూర్తి అయినట్లు మండల తహశీల్దార్ వంకాయల సురేష్‌కుమార్, ఎంపీడీవో ఎన్ చంద్రశేఖర్‌లు అడిషనల్ కలెక్టర్‌కు వివరించారు.

# సీపీఎం కార్యాలయం ముందు ఉద్రిక్తత

**పోడుదారుల అరెస్టుకు**
**యత్నం**
**అడ్డుకున్న సీపీఎం నాయకులు**

కారేపల్లి,జనవరి 10, (ప్రభాతవార్త) : కారేపల్లి రేంజ్ పరిధిలో పోడు ప్లాంటేషన్ ధ్వంసం కేసులో పోరుదారులను అరెస్టుకు ఫారెస్ట్





అధికారులు, పోలీసులు బుధవారం సీపీఎం ఆఫీస్ వద్దకు చేరుకొనడంతో కార్యాలయం ముందు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సీపీఎం ఆఫీసులో ఉన్న పోడుదారుల అరెస్టుకు ప్రయత్నించగా సీపీఎం నాయకులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులకు సీపీఎం నాయకులు మధ్య తీవ్ర వాగ్వివాగం చోటుచేసుకుంది. చర్చల పేరుతో ఫారెస్ట్ ఆఫీస్‌కి పిలిచి చర్చించిన అనంతరం సీపీఎం ఆఫీస్ పై దాడి చేయటం ఏమిటని...? సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, భూక్యా వీరభద్రంలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోడు సమస్యపై హై లెవల్ కమిటీ 2రోజుల్లో వస్తుందని, అప్పటివరకు పోడుదారులపై ఏలాంటి చర్యలకు ఉపక్రమించొద్దని సీపీఎం నాయకులు చర్చలలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సిద్దార్థరెడ్డిని కోరారు. అనంతరం పార్టీ ఆఫీసులో సమావేశం కాగా పోడుదారుల అరెస్టుకు సీపీఎం ఆఫీస్ పైకి వచ్చి హంగామా సృష్టించారు. సీపీఎం ఆఫీస్ పై ఫారెస్ట్ అధికారులు దాడులకు ప్రయత్నించి భయభ్రాంతులకు గురి చేశారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు ఆధ్వర్యంలో




గిరిజన మహిళలు కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావుకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారించి చర్య తీసుకుంటానని ఎస్సై రామారావు తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి
# సమస్యలు వివరించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరా,జనవరి10,(ప్రభాతవార్త): రాష్ట్ర సచివాలయంలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డిని, డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను మర్యాదపూర్వకంగా





కలిసి వైరా నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలపై వారితో చర్చించారు. వైరా రిజర్వాయర్ ఆయకట్టును సాగర్ జలాలతో 18 అడుగులకు తగ్గకుండా బ్యాలెన్సింగ్ చేయాలని కుడి, ఎడమ కాల్వలను గైడ్వాల్సు లతో ఆధునీ కరణ చేసేందుకు కుడి కాల్వలను గైడ్వాల్సు లతో ఆధునీకరణ చేసేందుకు కుడి కాల్వకు సుమారు 16 కిలోమీటర్ల మేర గైడ్వాల్సు ఎడమ కాల్వకు సుమారు 9 కిలోమీటర్ల మేర గైడ్వాల్సు కుడి కాల్వ క్రింద డిస్ట్రిబ్యూషన్ 4వ నెంబర్ తూము వద్ద నుండి లక్ష్మీపురం వరకు గైడ్వాల్సు ఎడమ కాల్వ డిస్ట్రిబ్యూషన్ లైన్ లింగన్నపాలెం కాల్వకు విప్పమడక నుండి గరికపాడు వరకు గైడ్వాల్సు కుడి కాల్వ డిస్ట్రిబ్యూషన్ లైన్ 20వ తూము వద్ద నుండి గన్నవరం వరకు గైడ్వాల్సు సుమారు రూ.100కోట్లను మంజూరు చేయాలని కోరారు. వైరా నియోజకవర్గాన్ని అభివృద్ధితో పాటు మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. వైరా పురపాలక సంఘాన్ని మరింత అభివృద్ధి చెందే విధంగా నియోజకవర్గంలో పోడు భూములకు పట్టాలు వచ్చే విధంగా వైరాలో పురపాలక సంఘం కార్యాలయం వద్ద నుండి పాత కూరగాలయ రోడ్డు వరకు ఐబి స్థలంలో కాంప్లెక్స్ షాపులను నిర్మించే విధంగా సహకారాలు అందజేయాలని కోరారు. ప్రస్తుతం వైరా నియోజకవర్గానికి రూ.10కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.




## బాధిత కుటుంబానికి ఎంప్లాయిస్ గ్రూప్ సభ్యులు వితరణ



కారేపల్లి,జనవరి 10,, (ప్రభాతవార్త) : బాధిత కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న క్రమంలో ఆ గ్రామానికి చెందిన వివిధ శాఖల ఉద్యోగులు తమ వంతు సహాయంగా బుధవారం రూ. 5వేలను అందజేశారు. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.... సింగరేణి మండలం గుంపెళ్ళగూడెం గ్రామంకు చెందిన బాదావత్ తావుర్య కుమారుడు కృష్ణ ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చులకు ఇబ్బందులు పడుతున్న క్రమంలో ఆ గ్రామానికి చెందిన ఉద్యోగ సంఘ సభ్యులు రూ. 5వేలు వితరణగా బాధిత కుటుంబానికి అందజేశారు. గుంపల్లిగూడెం గ్రామానికి చెందిన ఎవరైనా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న క్రమంలో సంఘ సభ్యులు తమ వంతు ఆర్థిక సహాయాన్ని ఇటీవల కాలంలో అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ గ్రూప్ అధ్యక్షులు వీరన్న, కార్యదర్శి శంకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెయింటర్స్ నూతన కమిటీ ఎన్నిక

కారేపల్లి, జనవరి 10,, (ప్రభాతవార్త) :



సింగరేణి మండల పెయింటర్స్ నూతన కమిటీ బుధవారం ఎన్నికైయ్యారు. కారేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పెయింటర్స్ సంఘం సమావేశంలో మండల అధ్యక్షుడు సాలి శివ, ఉపాధ్యక్షుడు షేక్ అబ్బుల్లా, కార్యదర్శి జి రవి, సహాయ కార్యదర్శులు జన్ని, కోశాధికారి గుర్రం నర్సింహారావులతో పాటు గౌరవ సలహాదారులు అదెర్ల రామారావు, సోయందుల వెంకటేశ్వర్లు, షేక్ ఖదీర్, నక్క సురేష్, కుమార్ యాదవ్, పాషలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మినీ అంగన్వాడీలకు అప్ గ్రేడ్ ఉత్తర్వులు అందజేత

కారేపల్లి,జనవరి 10, (ప్రభాతవార్త) :



ఎన్నో సంవత్సరాలుగా వేతనాల పెంపు కోసం ఎదురుచూస్తున్న మినీ అంగన్వాడీ టీచర్ల కల నెరవేరనున్నది. సింగరేణి మండలంలో మినీ అంగన్వాడీ టీచర్లకు అప్‌డేట్ చేస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను సీడీపీవో దయామని బుధవారం అందజేశారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో 21మంది మినీ అంగన్వాడీ టీచర్లకు వేతనాలు పెరగనున్నవని, ఈ టీచర్లకు గతంలో ఇస్తున్న రూ. 7,500లకు బదులుగా పెరిగిన జీతం రూ. 13,650లు వేతనం రానున్నదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజల దరఖాస్తులు తీసుకోరా..?



### - కనీసం పరిశీలనకు నోచుకోని దరఖాస్తులు..
### - ఎంపిడిఓ, ఎమ్మార్వో కార్యాలయాల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న అధికారులు..
### - సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో ఎంపిడిఓ, ఎంఆర్వోలకు వినతిపత్రాలు...

*పెనుబల్లి, జనవరి 10, ప్రభాతవార్త*

ప్రజాపాలన అభయహస్తంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను ఎంపిడిఓ, తహాశీల్దార్ కార్యాలయాల్లో క్రింది స్థాయి అధికారులు వారి ఇష్టారాజ్యంగా వ్యహరించడాన్ని ఖండిస్తూ బుధవారం సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో ఎంపిడిఓ, తహాశీల్దార్‌లకు వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా సభ్యుడు చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ సామాన్య ప్రజలు పెట్టే దరఖాస్తులను పరిశీలన చేయాలని, కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలను తక్షణమే అందజేయాలని, మీ సేవలో దరఖాస్తు చేసుకున్న తరువాత ఆ దరఖాస్తులు తహాశీల్దార్ కార్యాలయాల్లో మూల పారేస్తున్నారని, సామాన్య ప్రజలు కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారని, లంచం ఇస్తే పని సాగే పరిస్థితిలోకి అధికారులు ఉన్నారని ఆయన అధికారులు దృష్టికి తీసుకెళ్ళారు. ఇట్టి విషయాలను ఎంపిడిఓ, ఎంఆర్ఓలు క్రింది స్థాయి అధికారులతో మాట్లాడి కంట్రోల్ చేస్తామని హామి ఇచ్చారు. భవిష్యత్తులో ఇటువంటి జరగకుండా మేము జాగ్రత్తలు తీసుకుంటామని మండల అధికారులు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులకు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, సిపిఎం సీనియర్ నాయకులు మామిళ్ళ వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు తడికమళ్ళ చిరంజీవి, కండే సత్యం, పోటు రాజారావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.




## పేకాట, కోడి పందాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

*కల్లూరు, జనవరి 10, ప్రభాతవార్త*



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎవరైనా కోడిపందాలు, పేకాట లాంటివి నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై రఘు హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పేకాటలు, కోడిపందాలు నిర్వహించినట్లైతే గ్రామీణ, పట్టణ ప్రజలు సమాచారాన్ని అందించాలని ప్రజలను కోరారు. పండుగ సందర్భంగా దూర ప్రాంతాలకు వెళ్ళేవారు విలువైన ఆభరణాలు జాగ్రత్తపరచుకుని వెళ్ళాలని విజ్ఞప్తి చేశారు. గృహాల్లో ఉన్నట్లైతే తమకు సమాచారాం అందించాలని కోరారు. ఈ నెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు గ్రామ, పట్టణాలలో ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఆయన తెలిపారు. సంక్రాంతి పండుగను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా నిర్వహించుకోవాలని కోరారు. అలాగే పిల్లలు పతంగులు ఎగురవేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. అనుమతి లేకుండా రాత్రి గం. 10.00ల నుండి ఉదయం గం. 6.00ల వరకు ఎలాంటి లౌడ్ స్పీకర్లు ఉపయోగించరాదని ప్రజలకు సూచించారు.

# సత్తుపల్లికి వచ్చిన ప్యాసెంజర్ రైలు

### రైల్వే లైన్‌ని పరిశీలించిన సికింద్రాబాద్ జిఎం
### రైలును చూసేందుకు తరలి వచ్చిన ప్రజలు

*సత్తుపల్లి,జనవరి 10, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండల పరిధిలోని జేవీఆర్ ఓసీ, కిష్టారం ఓసీ గనులలో ఉత్పత్తి అవుతున్న బొగ్గును రైలు మార్గం ద్వారా తరలించాలని సింగరేణి మరియు రైల్వే శాఖల ఆధ్వర్యంలో 54 కి. మీటర్ల మేర రూ. 1000 కోట్లతో సింగల్ రైల్వే లైన్‌ను నిర్మించారు. సత్తుపల్లి నుండి కొత్తగూడెం వరకు నిర్మించిన ఈ రైల్వే సింగిల్ లైన్‌లో ప్రతి రోజు పై రెండు ఓసీల్లో ఉత్పత్తి అవుతున్న బొగ్గు ఈ రైలు మార్గం ద్వారా ప్రతి రోజు 30 వేల టన్నుల బొగ్గు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లోని విద్యుత్ సంస్థకు, సిమెంట్ ఫ్యాక్టరీలకు నేరుగా రవాణా చేస్తున్నారు. ఇట్టి రైల్వే లైన్‌ను సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ,కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజుతో కలిసి బుధవారం జేవీఆర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (సిహెచ్‌పి) ని బుధవారం సందర్శించారు. ఈ లైన్‌లో ప్రతి రోజు ఇక్కడ నుండి కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లోని విద్యుత్ సంస్థలకు మరియు సిమెంట్ ఫ్యాక్టరీలకు నేరుగా బొగ్గు రవాణా చేస్తుంటారు. ఇంత సామర్థ్యం గల



బొగ్గును నిత్యం రైలు మార్గం ద్వారా వెళ్తున్న రైల్వే సైడింగ్‌ను మరియు అధికారులు తీసుకుంటున్నటువంటి రక్షణ చర్యలు, రైల్వే లైన్ క్రాసింగ్ విధానాలు, సిగ్నల్స్ విధానాలవంటి తదితర లోటు పాట్లను సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సిహెచ్‌పి పరిశీలన అనంతరం బొగ్గు రవాణా గురించి మరియు అనుకున్న లక్ష్యాలు చేరుకోవడాన్ని గురించి జిఎం జైన్ సంతృప్తి వ్యక్తం చేశారు. బొగ్గు రవాణా చేయడానికి నిత్యం ఈ మార్గం గుండా వస్తున్న రైలు బుధవారం ప్యాసింజర్ ఓ బోగీలతో కిష్టారం సిహెచ్‌పి వరకు రావడంతో ఈ సమాచారం తెలుసుకున్న ప్రజలు చూసేందుకు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ప్రతి రోజు బొగ్గువ్యాగన్‌లతో వచ్చే రైలు ఈ రోజు ఐదు బోగీలు, అందులో రెండు



ఏసీ బోగీలతో రావడంతో ఈ ప్రాంత ప్రజల్లో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ బోగీల్లో సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ జనరల్ మేనేజర్ కొత్తగూడెం ఏరియా రైల్వే డివిజనల్ మేనేజర్ భర్తేష్ కుమార్ మరియు రైల్వే సిబ్బంది ఈ రైల్వే లైన్ తనిఖీ నిమిత్తం రావడం జరిగింది. ఈ విషయం ప్రజలు తెలుసుకొని తిరిగి వెనక్కు వెళ్లారు. సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌కు కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు, కొత్తగూడెం రైల్వే డివిజనల్ మేనేజర్ భర్తేష్ కుమార్, జిఎం సివిల్ సూర్యనారాయణ, అడిషనల్ జిఎం సివిల్ రామకృష్ణ, ఎస్‌వి సవిల్ మదీనా పాషా, ఎస్‌వో -2 జిఎం జివి కోటిరెడ్డి, కిష్టారం పివో ఎంవి. నర్సింహారావు, సిహెచ్‌పి ఇంచార్జి సోమశేఖర్‌రావులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

## ప్రజాపాలన దరఖాస్తులను దోషాలు లేకుండా ఆన్‌లైన్ చేయాలి: డా.రాగమయి



*కల్లూరు, జనవరి 10, ప్రభాతవార్త*

ప్రజాపాలన దరఖాస్తులు తప్పులు లేకుండా ఆన్‌లైన్ అనుసంధానం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అధికారులకు సూచించారు. కల్లూరు మండల పరిధిలోని గ్రామ పంచాయితీల ద్వారా అందిన ప్రజాపాలన దరఖాస్తులను గత రెండు రోజుల నుంచి ఎంపిడిఓ కార్యాలయంలో ఆన్‌లైన్ చేస్తున్న కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. క్రమ సంఖ్య వారీగా దోషాలు లేకుండా చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపిడిఓ రవికుమార్, డిప్యూటి తహాశీల్దార్ బాబ్జి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణి



*కల్లూరు, జనవరి 10, ప్రభాతవార్త*

చారుగుండ్ల నాగేశ్వరరావు, సుశీల జ్ఞాపకార్ధంగా వారి కుటుంబ సభ్యులు కల్లూరులోని బాలికోన్నత పాఠశాలలో విద్యార్ధినులకు బుధవారం పెన్నులు, ప్యాడ్లు పంపిణీ చేశారు. మార్చి, ఏప్రిల్ నెలలలో జరిగే పరీక్షలకు సన్నద్ధమై తల్లిదండ్రుల యొక్క ఆశయాలు, లక్ష్యాలు నెరవేర్చేందుకు ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మనుమళ్ళు కిరణ్‌కుమార్, పొదిల పద్మ, ఉపాధ్యాయులు మేకల నిర్మల, జ్యోతి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్ధినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### పేకాట,కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు: సీఐ

*సత్తుపల్లి, జనవరి 10, ప్రభాతవార్త:*

రాష్ట్రంలోఅపారమైనటువంటి విజ్ఞానం కలిగిన ప్రజలు,, యువత ఉన్నారు. కొందరు యు వత దురలవాట్లకు, వ్యసనాలకు బానిసలై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అటువంటి దూరంగా ఉండాలని సత్తుపల్లి సిఐ జె. మోహన్‌బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభు త్వం నిషేధించిన గంజాయిని కొంత మంది వారి జీవనోపాధి కోసం విక్రయిస్తున్నారని, క్షణికావేశానికి లోనై మత్తు పదార్ధాలు తీసుకోవడం వల్ల ఆ మత్తులో కుటుంబానికి మరియు సమాజానికి ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తిస్తున్నారని, మత్తులో ఆనందంగా ఉండచ్చేమో కానీ, జీవితంలో శాశ్వతంగా ఆనందానిన కోల్పోతారని ఆయన యువతను హెచ్చరించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలు యువత ఎన్నో కొత్త విషయాలు తెలుసుకుంటున్నారని మనకున్న మేథా శక్తి దేశానికి, రాష్ట్రానికి ,సమాజానికి ఉపయోగ పడేలా ఉండాలని వ్యక్తిగతంగా కుటుంబం, సమాజం నష్టపోయే విధంగా ఉండకూడదని ఆయన అన్నారు. మనకున్న తెలివితేటలను వ్యాపార ,వ్యవసాయ, ఉద్యోగ, విద్యా రంగాల్లో దృష్టి పెట్టి అభివృద్ధి సాధించి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకురావాలని సిఐ మోహన్‌బాబు యువతకు పిలుపునిచ్చారు.



సంక్రాంతి పండుగ దృష్ట్యా పేకాట కానీ, కోడి పందాలు కాని గ్రామాల్లో ఎక్కడైనా నిర్వహించినట్లయితే నిర్వాహకులపైన మరియు పాల్గొనే వ్యక్తులపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. ఏక్కడైనా కోడి పందాలు, పేకాట ఆడుతున్న సమాచారం ఇచ్చిన వ్యక్తులను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత వారం రోజుల నుండి పేకాట, కోడి పందాలు న్విహణ స్థావరాలపై దాడులు చేసి 30 మందిపై బైండోవర్ కే సులు నమోదు చేశామని సిఐ మోహన్‌బాబు తెలిపారు.

# ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేత

**నేలకొండపల్లి, జనవరి 10 (ప్రభాతవార్త):** వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి, వనిత భక్త రామదాసు క్లబ్, శ్రీకనక్యకాపరమేశ్వరి క్లబ్ రాజేశ్వరపురం వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉదయ సాయి ఏజెన్సీస్ ప్రొప్రయిటర్ మాటూరు సుబ్రమణ్యం సంతూర్ వారి సౌజన్యంతో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బుధవారం నేలకొండపల్లి లోని ఆదిత్య రైస్ మిల్లు ఆవరణ నందు నిర్వహించిన మహిళల ముగ్గుల పోటీలు విజయవంతమైనాయి. ఈ పోటీలలో విజేతలైన ప్రథమ బహుమతిని కొమ్మినేని శ్రీదేవికి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఇంఛార్జ్ తుంబూరు దయాకరరెడ్డి, ద్వితీయ, తృతీయ బహుమతులను విజేతలకు రీజనల్ ఇంచార్జ్ ఐఈసి ఆఫీసర్, ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ యర్రం సుజాత, స్థానిక



ఎంపిటిసి మెంబర్ దోసపాటి కల్పన, సంతూర్ కంపెనీ ఏఎస్ఎం సంపత్‌కుమార్ బహుమతులను అందచేసారు. అలాగే, పది మందికి కన్సోలేషన్ బహుమతులను సంతూర్ ఏజెన్సీ వారు అందచేసారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి, వనిత భక్త రామదాసు క్లబ్, శ్రీకనక్యకాపరమేశ్వరి క్లబ్ రాజేశ్వరపురం అధ్యక్షులు దోసపాటి నాగేశ్వరరావు, వల్లభు పరిమళ, అత్తులూరి నాగలక్ష్మీ, రీజియన్ చైర్‌పర్సన్ గెల్లా కృష్ణారావు, రీజియన్ సెక్రటరీ కొత్త కరుణ, జోన్ చైర్మన్ కొత్త రాణి, డిస్ట్రిక్ ఆఫీసర్స్ దోసపాటి చంద్రశేఖర్, షరాబు పవన్, దోసపాటి ఉషారాణి, ప్రతినిధులు బోనగిరి యుగంధర్, రాయపూడి నారాయణరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా హృదయ ప్రతిధ్వని 'వార్త' దినపత్రిక

### -మండల స్పెషలాఫీసర్ బివి రమణ



**నేలకొండపల్లి, జనవరి 10 (ప్రభాతవార్త):** ప్రజా హృదయ ప్రతిధ్వని 'వార్త' దినపత్రిక అని నేలకొండపల్లి మండల స్పెషలాఫీసర్, హార్టీకల్చర్ జిల్లా అధికారి బివి రమణ వెల్లడించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య 'వార్త' దినపత్రిక వారధిగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. బుధవారం నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు 'వార్త' దినపత్రిక క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. వార్త యాజమాన్యంకు, జర్నలిస్టులకు, సిబ్బందికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల అభివృద్ధి అధికారి కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ జి.అనురాధబాయి, మండల ప్రజా పరిషత్ కార్యాలయం సూపరిండెంట్ బండి భాస్కరరావు, మండల ఇజిఎస్ ఏపివో ఆర్.సునీత నేలకొండపల్లి 'వార్త' రిపోర్టర్ అత్తులూరి హనుమంతరావు పాల్గొన్నారు.

## ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందించడమే వికసిత భారత్ యాత్ర



**కొణిజర్ల,జనవరి10,(ప్రభాతవార్త):** మండల కేంద్రమైన కొణిజర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సూరంపల్లి రామారావు అధ్యక్షతన వికసిత భారత్ యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొని అర్హులైన వారికి కేంద్ర ప్రభుత్వ పథకాలను అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బండారు నరేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరికి చేరవేయడమే వికసిత భారత్ లక్ష్యమని, అందుకు బిజెపి కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. అదేవిధంగా చేతి వృత్తులకు సంబంధించిన వారు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కొరకు దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొల రాజేశ్వరి, బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, శ్యామ్‌రాథోడ్, నెల్లూరు కోటేశ్వరరావు, కొప్పుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్షలు



**ముదిగొండ,జనవరి 10, (ప్రభాతవార్త):** మండలంలోని వల్లభి గ్రామంలో ఉచిత కంటి పరీక్షలను మీనాక్షి కంటి ఆస్పటల్ డా॥ శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ ఉచిత కంటి పరీక్షలకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బిచ్చల బిక్షం, వట్టికూటి సైదులు, ఏలూరి భాస్కర్, బిచ్చల అన్వేష్, గ్రామస్తులతో పాటు హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**కొణిజర్ల,జనవరి10,(ప్రభాతవార్త):** మండల పరిధిలో పల్లిపాడు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో సంతూర్ వారి ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా జరిగాయని ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు తాటిపల్లి సుధీర్ తెలియజేశారు. ఈ ముగ్గుల పోటీల్లో వివిధ



ప్రాంతాల నుంచి మహిళలు పాల్గొని తీరొక్క రకాల ముగ్గులను వేసి



పల్లిపాడు గ్రామంలో సంక్రాంతి పండుగను ముందుగానే వచ్చిందా అనేలా పండుగ వాతావరణాన్ని సృష్టించారు. పోటీల్లో పాల్గొన్న మహిళల్లో మొదటి బహుమతి కృష్ణ జిల్లా తిరువూరు గ్రామానికి చెందిన తోట రాణికి, ద్వితీయ బహుమతి బోనకల్ మండలం జానకిపురం గ్రామానికి చెందిన బండి ఉమారాణికి, తృతీయ బహుమతి ఖమ్మంకి చెందిన పి.శ్రావణికి రాగా కన్సలేషన్ బహుమతుల్లో పి.నాగమణి, షేక్ సానియామీర్జా,



పి.స్వరూప, డి.శ్రీలక్ష్మి, సిహెచ్.శిరీష, ఎం.సంధ్య, ఎన్.సుప్రియ, ఎస్.రోజా, ఏ.ప్రసన్నకుమార్, ఆర్.ఉమామహేశ్వరిలకు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతూర్ వైరా డిస్ట్రిబ్యూటర్ వనమా వెంకటేష్, సేల్స్‌మేన్ వెంకటేష్, నల్లగొర్ల భరత్, జడ్జెస్ మిట్టపల్లి మహాలక్ష్మి, వి.జ్యోతి, ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు షేక్ రహీం, ఏనుగంటి నరేంద్ర కుమార్, షేక్ రఫీ, కొండా సురేష్, కొండా సైదారావు, సయ్యద్ మీరాసాహెబ్, గుత్తా మురళి, మేడా మోహన్‌రావు, గుర్రం అప్పారావు, మేడా ఉషగ్న, గుత్తా కృష్ణయ్య, మేడా నర్సింహారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నెలనెల వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



### -ఎన్‌జిఆర్ సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు వెల్లడి

**నేలకొండపల్లి, జనవరి 10 (ప్రభాతవార్త):** అమరజీవి నూతక్కి గంగాధర్‌రావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు నిర్వహించనున్న నెలనెల ఉచిత వైద్య శిబిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎన్‌జిఆర్ సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు స్థానిక విలేకరులతో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్‌తో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించనున్నారని ఆయన చెప్పారు. వైద్య శిబిరంలో డాక్టర్ కొల్లి అనుదీప్ ఎండి (జనరల్ మెడిసన్), ఎస్.కే.హస్సుద్‌బాబా (ఎంబిబిఎస్) రోగులకు వైద్య సేవలు అందిస్తారని ఆయన చెప్పారు.

అలాగే, శరత్ మాక్స్ విజన్ వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తారని ఆయన చెప్పారు. అంతేకాక, షుగర్ పరీక్షలు ముందుగా చేయించుకుని వచ్చే వారికి వెంటనే మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, లేని యెడల ఉదయం ఆరు గంటలకే వైద్య శిబిరంకు రోగులు వచ్చి షుగర్ పరీక్షలు చేయించుకోవాలని ఆయన చెప్పారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది సెల్ ఫోన్ నెంబర్లు 9490098225, లేదా 9949592544లలో సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఆర్ సేవా కమిటీ నిర్వాహకులు గుడవర్తి నాగేశ్వరరావు, కేవి రామిరెడ్డి, కట్టెకోల వెంకన్న, వల్లంచెట్ల భాస్కరరావు పాల్గొన్నారు.

# పల్లెపోరు జరిగేనా..!



## సందిగ్ధంలో ఎన్నికల నిర్వహణ

## నెలఖరుతో ముగియనున్న సర్పంచ్‌ల పదవీకాలం

## ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూపు

**కరకగూడెం, ప్రభాతవార్త**

ఇటీవల హోరాహోరీగా సాగిన అసెంబ్లీ పోరు ముగిడంతో పల్లె ఎన్నికలపై ఎన్నికల కమీషన్ దృష్టి సారించింది మండలంలో 16 పంచాయితీలు ఉన్నాయి. ఈ నెలాఖరుతో పంచాయితీ పాలక వర్గాల పదవీకాలం ముగుస్తుంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గడువులోగా ఎన్నికలు నిర్వహిస్తుందా లేదా అని చర్చ గ్రామాల్లో జోరుగా సాగుతోంది రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు లోక్‌సభ ఎన్నికల నిర్వాహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంపై పంచాయితీ ఎన్నికల నిర్వాహణ ఆధారపడి ఉంది లోక్ సభ ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల వద్దా అనే ఆలోచనలో రాష్ట్ర సర్కార్ ఉన్నట్లు తెలుస్తుంది.

### అంతా అయోమయం

గతంలో ఐదేళ్లకోసారి రిజర్వేషన్లు ప్రకటించి ఎన్నికలు నిర్వహించేవారు ఐతే గత బీఆర్ఎస్ ప్రభుత్వం చట్ట సవరణ చేసి స్థానిక సంస్థల రిజర్వేషన్ల కాల పరిమితిని ప్రతి ఐదు సంవత్సరాలకు సవరించాలని నిర్ణయించింది. ఒకసారి రిజర్వేషన్ ప్రకటిస్తే అదే కేటగిరి వారు రెండుసార్లు పోటీచేసే అవకాశం ఉంటుంది. ఈ నిబంధనల ప్రకారం అయితే గత ఎన్నికల సమయంలో కేటాయించిన రిజర్వేషన్లు ఈ సారి అమలు చేయాలి. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలక్రితం ఖరారు చేసిన రిజర్వేషన్లను అదేవిధంగా కొనసాగిస్తుందా లేక కొత్తగా కేటాయిస్తారా అనే విషయం తేలాల్సి ఉంది. మళ్లి రిజర్వేషన్లు ఖరారు చేయాలంటే గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మార్పు చేయాలి ఇందుకు చట్ట సవరణ తప్పనిసరి ఈ ప్రక్రియ నిర్వహించాలంటే ప్రస్తుతం ఉన్న గడువు సరిపోదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో పార్లమెంటు ఎన్నికల తరువాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తారనే సంకేతాలు వెలువడుతున్నాయి.

### ప్రత్యేక అధికారులకు బాధ్యతలు

గడువులోగా ఎన్నికలు జరగకపోతే పంచాయితీ పాలన ప్రత్యేక అధికారులకు అప్పగిస్తారని ప్రచారం సాగుతుంది. గతంలో 3 నుంచి 4 గ్రామపంచాయితీలకు కలిపి మండల స్థాయి అధికారిని ఇంచార్జ్‌గా నియ మించారు. ఈ సారి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి..

### ఎలాంటి ఆదేశాలు రాలేదు : ఎంపీడీఓ శంకర్ కరకగూడెం

ప్రస్తుత సర్పంచుల పదవీకాలం ఈ నెల చివరితో ముగియనుంది ఎన్నికల నిర్వాహణకు సంభందించి ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశం రాలేదు వస్తే కచ్చితంగా వెల్లడిస్తాం.



# నేత్రానందపర్వంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మం గళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# భద్రాద్రి రామయ్య సేవలో ప్రముఖులు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని బుధవారం ఐఆర్‌టీఎస్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్, సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ హెచ్‌వోడీ అధికారులు దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా వీరంతా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మితాయారమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# మిర్చి రైతులు నష్టపోకుండా చర్యలు చేపట్టాలి

## అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్

**ఖమ్మం, జనవరి 10, ప్రభాతవార్త ః**

మిర్చి రైతులు నష్టపోకుండా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి మిర్చి కొనుగోళ్ళు పరిశీలించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడూత.... మిర్చి ధర తగ్గకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు సరియైన తమ. నాణ్యమైన మిర్చిని అమ్మకానికి తెచ్చి మంచి ధర పొందాలన్నారు. జిల్లాలో 2023-24సంవత్సరంలో ఉద్యానవన శాఖ అంచనా ప్రకారం రైతులు 92,274ఎకరాల్లో మిర్చి సాగుచేసినట్లు 23,06,860క్వింటాళ్ళ మిర్చి దిగుబడి రానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇంత వరకు మార్కెట్ కమిటీల ద్వారా 66,840క్వింటాళ్ళ మిర్చి కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. నాణ్యమైన మిర్చి తెచ్చే విధంగా అధికారులు, రైతులకు అవగాహణ కల్పించాలన్నారు. ఈ సందర్భంగా పీడీ ఎంఐపీ రమణ, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీమ్, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి బజారు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బూర్గంపహాడ్ మండలంలో డీఎస్‌వో ఆకస్మిక తనిఖీలు



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

బూర్గంపహాడ్ మండలంలో బుధవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా సివిల్‌సప్లై అధికారి రుక్మిణీదేవి పలు చోట్ల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఉదయమే మండల పరిధిలోని పినపాక పట్టీనగర్ చౌక దుకాణం నెంబర్ 3005007ను స్థానిక డిప్యూటీ తహసిల్దార్ (సివిల్‌సప్లై) వెంకటేశ్వర్లుతో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించి సదరు డీలర్‌కు పలు సూచనలను చేశారు. అనంతరం మండల పరిధిలోని ఉప్పుసాక గ్రామంలోని గిరిజన సహకార సంస్థకు చెందిన చౌకదుకాణంను పరిశీలించి చౌకదుకాణ, సేల్స్ మెన్‌లు సమయపాలన పాటించాలని సూచించారు. అక్కడ నుండి లక్ష్మీపురం గ్రామంలోని రైస్‌మిల్లులను, పెట్రోల్‌బంక్‌లను క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలను చేశారు. పౌరసరఫరాల శాఖ మంత్రి ఇటీవల విడుదల



చేసిన ఉత్తర్వులను దృష్టిలో పెట్టుకుని ప్రజాపంపిణీలో ఎటువంటి అవకతవకలు జరగకుండా రైస్‌మిల్లర్లు రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్‌కు పాల్పడకుండా తగు చర్యలు తీసుకును భాగంగా జిల్లా పౌరసరఫరాల అధికారిని మరిన్ని ఆకస్మిక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలియవచ్చింది.

# ఇంటింటా అయోధ్య అక్షింతలు ఆహ్వాన పత్రాలు పంపిణీ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



అయోధ్య రామ మందిర విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం నిమ్మతోట ఏరియాలోని మహిళలు ఇంటింటికీ వెళ్లి ఆహ్వాన పత్రాలు, అక్షింతలు, కుంకుమ అందజేశారు. ఈనెల 22వ తేదీన జరగనున్న ప్రతిష్ట సందర్భంగా తుదిమెరుగుల దిద్దుకుంటున్న తరుణంలో మహిళలు బృందాలుగా ఇంటింటా సందర్శించి అయోధ్య నుండి వచ్చినటువంటి అక్షింతలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. రాముడు అయోధ్యలోనే కాకుండా ప్రతి ఇంట్లో ఉంటాడని వివరించారు. ఇంటింటా రామనామం, జై శ్రీరాం, జై హనుమాన్ అంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. అయోధ్య నగరంకు రాలేనివారు ఈనెల 22వ తేదీన వారి ఇంట్లో పూజలు చేసి అక్షింతలు తలమీద వేసుకొని కృపకు పాత్రులుకాగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొలనుపాక రమా, విశాలాక్షి, అనూష, జయంతి, శకుంతల, భాగ్యలక్ష్మి, కౌసలయ్య, నాగమణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# హోప్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వృద్ధులకు వితంతువులకు దుస్తులు పంపిణీ

**-ముఖ్యఅతిథులుగా టిఎన్జిఒయుసి ప్రెసిడెంట్, సెక్రెటరీ జనరల్**



బూర్గంపహాడ్ ప్రభాతవార్త: బూర్గంపహాడ్ మండలం సారపాక రాజీవ్ నగర్‌లో బుధవారం హోప్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించి ఐటీసీ పీఎస్పీడీ టీఎన్జీయూసీ యూనియన్ ప్రెసిడెంట్ కనకమేడల హరిప్రసాద్, టీఎన్జీయూసీ సెక్రెటరీ జనరల్ ముక్కు జీవన్ రెడ్డిల చేతుల మీదుగా 36 మంది వృద్ధులకు వితంతువులకు చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ బ్రదర్ దోమల ప్రసన్న కుమార్ దస్తులను అందజేశారు. ఈ కార్యక్రమ దుస్తుల దాతలుగా కనకమేడల హరిప్రసాద్, ముక్కు జీవన్ రెడ్డి, చీనేని మల్లేశ్వరరావు, కృపావతి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీయూసీ ప్రెసిడెంట్ కనకమేడల హరిప్రసాద్ మాట్లాడుతూ.. హోప్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బ్రదర్ దోమల ప్రసన్న కుమార్ ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం హర్షనీయమని, పేద వృద్ధులకు, వితంతువులకు దుస్తుల వితరణ యూనియన్ సభ్యుల చేతుల మీదుగా ఈ మంచి కార్యక్రమం జరిపించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని, అలాగే సమాజంలో ఆర్థిక స్తోమత కలిగిన వారు ఇంటి మంచి కార్యక్రమాలకు తమ వంతు సాయంగా పేదవారికి ఉపయోగపడే ఇలాంటి ట్రస్టులకు ఆర్థిక స్తోమతను కలుగజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీసీపిఎస్ పిడిటిఎన్టియుసి ప్రెసిడెంట్ కనకమేడల హరిప్రసాద్, యూనియన్ సెక్రటరీ జనరల్ ముక్కు జీవన్ రెడ్డి, దోమల జాన్, చీనేని మల్లేశ్వరరావు, చీనేని కృపావతి, ట్రస్ట్ సభ్యులు, రాజీవ్, నగర ప్రజలు పాల్గొన్నారు.

# ముమ్మరంగా ఆక్రమిత రహదారి పనులు

పినపాక, జనవరి 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం ఎక్స్ రోడ్డులో ఎన్నో ఏండ్ల నుంచి ప్రధాన రహదారి ఇరుకుగా మారింది. రహదారికి ఇరువైపులా వ్యాపారస్తులు తమ వ్యాపారల నిమిత్తం కొంత ఆక్రమించి ఉన్నారు. రహదారి ఇరుకుగా మారడం వలన వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగి ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యకు స్పందించిన మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, స్థానిక ఏడూళ్ల బయ్యారం పోలీసులు, రెవెన్యూ అధికారుల సాయంతో దుకాణ యాజమానులకు నోటీసులు ముందుగానే అందజేసి రహదారికి ఇరువైపులా 20 అడుగుల వెడల్పు ఆక్రమిత ప్రాంతాన్ని యంత్రాల సాయంతో వనుల చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రహదారి ఇరుకుగా ఉండడం వల్ల వాహనదారులకు, ప్రయాణికులకు, స్థానికులు ఇబ్బంది కలుగుతు ఒదన్నారు. అదేవిధంగా మరికొద్ది రోజుల్లో మేడారంలో జరగనున్న మహా జాతరకు రద్దీ ఎక్కువగా ఉండి ప్రయాణీకుల వాహనాల రద్దీ పెరుగుతుందని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. స్థానిక యాజమానులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ బాలకృష్ణ, పోలీసు సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.

# యల్ఐసి ఉద్యోగుల వన్ అవర్ సమ్మె

## తక్షణమే వేతన సవరణకు డిమాండ్

దేవరకొండ,జనవరి 10,ప్రభాతవార్త

ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఎల్ఐసి ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించాలని యల్ఐసి క్లాస్1 ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జె.శంకర్ నాయక్, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు పి.శంకర్, ఐసిఈయూ నాయకులు కామ్రేడ్ వి.శ్రీనివాసులు, ఐ.లక్ష్మీ నారాయణలు పిలుపు నిచ్చారు. ఎల్ఐసి లో ఉద్యోగుల సమస్యలు పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ క్లాస్ వన్ ఆఫీసర్స్ అసోసియేషన్, డెవలప్మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్, ఐసీఈయూ ఆధ్వర్యంలో బుధవారం ఒన్ అవర్ సమ్మెను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎల్ఐసి లో ఉద్యోగులకు 2022 ఆగస్టు ఒకటో తేదీ నుంచి వేతన ఒప్పందం బకాయి ఉన్నప్పటికీ ఇప్పటివరకు చర్చలకు పిలవకపోవడం ఎంతో దారుణ మన్నారు. ఏడాదికి ఏడాది రిటైర్మెంట్లు పెరుగుతున్నప్పటికీ నూతన రిక్రూట్మెంట్ లేకపోవడంతో ఉన్న సిబ్బందిపై అదనపు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నూతన నియామకాలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సమ్మెకు పలువురు




ఉద్యోగులు తమ సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లాస్ వన్ ఆఫీసర్స్, డెవలప్మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు, ఐసిఈయు నాయ కులు సంతోషిరాణి, వి.భీమ్యానాయక్,డి.రఘురామానాయక్, యం. సురేష్ నాయక్, పి.శశికిరణ్, శ్రీనివాసరావు, ధనుంజయుడు, అధ్యక్షులు ఆర్.బి.నరేందర్, కె.సత్యనారాయణ, ఆంజనేయులు, యం.జోగిరెడ్డి, ఎ.రవీందర్, చిలుకూరి పరమేశం, ఆర్.వెంకటరాంప్రసాద్, డి.విజయ్ కుమార్‌గౌడ్, పి.సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు శ్రీరామ అక్షింతలు పంపిణీ

మోత్కూర్ ప్రభాతవార్త:

శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర అయోధ్య రాముల వారి అక్షింతలు మన దత్తప్పగూడెం గ్రామంలో బుధవారం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళలు ఎంతో ఆనందకరంగా మంగళహారతి పట్టి ఘన స్వాగతం పలికారని సంయోజక్ గుంటి సతీష్ కుమార్ తెలిపారు. అ అక్షింతల కలశాన్ని తీసుకురావడినిక దత్తప్పగూడెం ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, సభ్యులు బరిగల కోటేష్, ఘనగాని రమేష్, పులుసాని ఉదయ్ కుమార్ రెడ్డి, మామిడి కిషన్ రావు, నాయిని ఉపేందర్, బ్యాండ్ చప్పుడుతో దత్తప్పగూడెం గ్రామంలో ఘనంగా ఊరేగింపు నిర్వహించి గ్రామానికి తీసుకు రావడం జరిగింది. బుధవారం ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఘనంగా పూజలు నిర్వహించి ప్రతి గడపగడపకు అక్షింతల పంపిణీ కార్యక్రమం జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలుగు సోమయ్య శోభ, ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, గ్రామ పెద్దలు దేశపాక నాగేష్, ఘనగాని యాదగిరి, నవీన్ రెడ్డి, పాల్గొన్నారు.

## వాహనం వెనుక రెడ్‌స్టిక్కర్ తప్పనిసరి

**ఎస్ఐ నాగుల్ మీరా**

పినపాక, జనవరి 10, ప్రభాతవార్త

వాహనం వెనుక రెడ్ స్టిక్కర్‌ను యాజమాని వేయించుకోవాలని స్థానిక ఇ.బయ్యారం సబ్ ఇన్స్‌పెక్టర్ నాగుల్ మీరా ఖాన్ సూచించారు. జిల్లా సూపరిటెండెంట్ ఆఫ్ పోలీసు రోహిత్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఇ.బయ్యారం పోలీసు సబ్ఇన్స్‌పెక్టర్ నాగుల్ మీరా ఖాన్ ఆధ్వర్యంలో బుధవారం వాహనాల వెనుక భాగం రెడ్ స్టిక్కర్‌ను వేయిం చారు. వాహన యాజమానులు తమ వాహనాల వెనుక భాగం రెడ్ స్టిక్కరి ంగ్ తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇ.బయ్యారం క్రాస్ రోడ్డులో ఆయన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టి పలు వాహనాల వెనుక భాగంలో యాజమానులచే రెడ్ స్టిక్కరింగ్ వేయిం చడం జరిగింది. రెడ్ స్టిక్కర్ వేయడం వలన వెనుక నుంచి వచ్చే వాహ నాలకు ముందు ప్రయాణించే వాహనాలు ఏమిటని తెలుసుకోవడానికి అవకా శం ఉంటుందని వాహన ప్రమాదాలు తగ్గుతాయని ఆయన తెలిపారు.

## సమాచారం అందించి బహుమతి పొందండి

**సిఐ శివప్రసాద్**

పినపాక, జనవరి 10, ప్రభాతవార్త

మావోయిస్టుల సమాచారం అందించి పోలీసు శాఖ అందించే బహుమతి పొందాలని ఏడూళ్ల బయ్యారం సిఐ శివప్రసాద్ అన్నారు. ఏడూళ్ల బయ్యారం పోలీసు స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో ఎస్ఐ నాగుల్ మీరా ఖాత్‌తో సిఐ శివప్రసాద్ మాట్లాడుతూ జిల్లా ఎస్‌పి రోహిత్ ఆదేశాల మేరకు మావోయిస్టుల వాల్‌పోస్టర్‌ను అంటించినట్లు తెలిపారు. మావోనయిస్టులు అభివృద్ధి నిరోధకులని అన్నారు. గిరిజన ప్రాంతంలోని అమాయక గిరిజనులను అడ్డుపెట్టకుని ప్రలోభాలకు, భయభ్రాంతులకు గురి చేస్తూ తమ ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. మావోయిస్టుల సమాచారం స్థానిక పోలీసులకు అందించిన వారి సమాచారం గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అంతేకాక వారికి తగిన బహుమతి అందజేస్తామని తెలిపారు.

## ఆర్లగూడెం ఉపసర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే డా.తెల్లం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని ఆర్లగూడెం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కొర్సా నర్సింహారావు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నాడు. కాగా భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు సీనియర్ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్ బుధవారం ఆర్లగూడెం ఉపసర్పంచ్ నర్సింహారావు ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, నోముల రామిరెడ్డి, ఏ.సునీల్, ఖాదర్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

**-మధుకూరి వేణుకు పరామర్శ**

మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మధుకూరు వేణు ఇటీవల అనారోగ్యం పాలయ్యారు. గుండెకు ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, రావులపల్లి రాంప్రసాద్‌లు పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, జిలకర గంగరాజు, ఆకోజు సునీల్, నోముల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైఎంసీ మెగా టోర్నీకి సర్వం సిద్ధం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ప్రతి ఏడాది యూసఫ్ జ్ఞాపకార్థంతో నిర్వహిస్తున్న వైఎంసి క్రికెట్ టోర్నమెంట్ 15 ఏళ్ళు పూర్తి చేసుకుని 16వ ఏడాది నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా వైఎంసి ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఏర్పాటు చేస్తున్న ఈ టోర్నమెంట్ ఈనెల 12వ తేదీ ప్రారంభం కానున్నది. ముందుగా ఇట్టి టోర్నీ బ్రోచర్ స్థానిక ఎస్ఐ రాజ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి, అనంతరం టోర్నీ యొక్క గ్రౌండ్‌లోని పిచ్‌పై చిత్రంతో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ప్రకటన విడుదల చేశారు. ఇట్టి టోర్నమెంట్‌కి ప్రతి ఏడాది మాదిరిగా అద్భుతమైన విన్నర్, రన్నర్ ట్రోఫీలు దేగల రాజు యాదవ్ ఇవ్వనుండగా, మొదటి క్యాష్ ప్రైజ్ మనీ రూ.30వేలను బూర్గంపహాడ్ సొసైటీ డైరెక్టర్ బొల్లు రవి కుమార్, రెండవ క్యాష్ ప్రైజ్ మనీ రూ.15వేలను సారపాక గ్రామానికి చెందిన గౌరీ,సివిల్ సప్లై కాంట్రాక్టర్ గుంటుపల్లి రామకృష్ణలు ఇవ్వనున్నారు. ప్రతి మ్యాచ్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు స్థానిక సర్పంచ్ సిరిపురం స్వప్న ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ముఖ్య సలహాదారులు ఎండి.సోహెల్ పాషా, గోనెల సర్వేశ్వరరావు, గోనెల నాని, భజన సతీష్, బొల్లు రవికుమార్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు భజన ప్రసాద్, అబ్దుల్ సలీం పాల్గొన్నారు.